కర్నూలు | నంద్యాల
వార్త
10 డిసెంబర్ 2025 బుధవారం పేజీలు 4

# సింగిల్ డెస్క్ ధరఖాస్తులను.. నిర్ణీత గడువులో పూర్తిచేయాలి

**- పిఎంఈజిపి లక్ష్యాలను అధిగమించాలి**
**జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**

**నంద్యాల, డిసెంబరు 9, ప్రభాతవార్త ప్రతినిధిః**
సింగిల్ డెస్క్ ద్వారా అర్జీదారులు సమర్పించిన ధరఖాస్తులను నిర్ణిత గడువులోపే పరిష్కరించి నూతన పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహం అందించాలని జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా అధికారులను ఆదేశించారు. మంగళశారం కలెక్టరేట్‌లోని విడియోకాన్ఫరెన్స్‌లో జిల్లా పరిశ్రమలు మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లా పరిశ్రమల మేనేజరు ఎస్ మహాబూబ్ బాష, ఎల్డిఎం రవీ oద్రకుమార్, డిఆర్‌డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీధర్‌రెడ్డి, జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి శ్రీకాంత్ తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్



మాట్లాడుతూ సింగిల్ డెస్క్ విధానంలో పరిశ్రమల స్థాపనకు వచ్చిన ధరఖాస్తులను అవసరమైన అన్నిపత్రాలను అర్జీదారుల నుండి తెప్పించుకొని తిరిగి పంపకుండా శాఖల సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పిఎంఈజిపి కింద కేటాయించిన 137 లక్ష్యాల్లో కేవలం 59 మాత్రమే పూర్తి అయ్యాయని మిగిలిన వాటిని ప్రాధాన్యంతో పూర్తిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. పిఎం విశ్వకర్మ పథకం ద్వారా అర్హులైన వారికి బ్యాంకులు ఆర్థికసాయం అందించి ఉపాధి అవకాశాలు కల్పించాలని బ్యాంకుర్లను కోరారు. గత త్రైమాసికంలో మొత్తం 1025 పరిశ్రమల ధరఖాస్తులు అందగా వాటిలో 973 ధరఖాస్తులకు అనుమతులు మంజూరు అయ్యాయని ఇంకా 52 ధరకాస్తులు వివిధ శాఖల్లో పరిశీలనలో ఉన్నాయన్నాని తెలిపారు. జిల్లాలో ప్రభుత్వ కళాశాలల్లో నిర్ణిత లక్ష్యాలను అధిగమించి జాబ్ మేళాలు నిర్వహించడంతో పాటు యువతీ యువకుల నైపుణ్యాలను పెంపొందించేలా శిక్షణా కార్యక్రమాలు చేపట్టాలన్నారు.

## జిల్లా కలెక్టర్‌తో..
# డోన్ ఎమ్మెల్యే కో ట్ల

**: రోడ్లు, నీటి సమస్యలు కలెక్టర్ దృష్టికి..**
**: సిబ్బంది పనితీరు మెరుగుదలపై చర్చ..**

**డోన్, నవంబర్ 09: ప్రభాతవార్త :**
నంద్యాల జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ రాజ కుమారి గణియను మర్యాదపూర్వకంగా కలిసి, డోన్ నియోజకవర్గ అభివృద్ధి అంశాలపై డోన్ శాసనసభ్యులు కోట్ల జయ సూర్య ప్రకాష్ రెడ్డి చర్చించారు.నియోజకవర్గంలో రోడ్ల అభివృద్ధి, తాగునీటి సరఫరా, విద్యుత్ సౌకర్యాలు, అలాగే ప్రభుత్వ కార్యాలయాల పనితీరు మెరుగుదల వంటి ప్రజలకు నిత్యజీవితంలో ఎదురయ్యే సమస్యలను కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లిన ఎమ్మెల్యే, వాటి పరిష్కారానికి త్వరితగతిన చర్యలు తీసుకో వాల్సిందిగా అభ్యర్థించారు.నియోజకవర్గ అభివృద్ధి కోసం ప్రభుత్వం అందిస్తున్న వనరులు సమర్థవం తంగా వినియోగించబడేలా పర్యవేక్షణ కొనసాగిస్తామని, లేవనెత్తిన ప్రతీఅంశంపై తగినచర్యలు తీసుకుంటామని కలెక్టర్ రాజ కుమారి గణియ హామీ ఇచ్చినట్లు కోట్ల సూర్య ప్రకాష్ రెడ్డి పాత్రికేయులకు తెలిపారు.
**సచివాలయాల తనిఖీ :** నంద్యాల నుంచి డోన్ కు వస్తూ మార్గమధ్యంలోని పలు సచివాలయాలను, పాఠశాలలను ఎమ్మెల్యే కోట్ల ఆకస్మికంగా తనిఖీ చేశారు.డోన్ మండలంలోని చిన్న మల్కాపురం సచివాలయాన్ని అదేవిధంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఆయన తనిఖీ చేశారు అదేవిధంగా బేతంచెర్ల మండలంలోని కొత్తపల్లి సచివాలయాన్ని గోరుమానుకొండలోని పాఠశాలను ఆయన ఆకస్మికంగా తనిఖీ చేసి పనితీరును పరిశీలించారు.



# తుంగభద్ర జలాశయం గేట్ల.. పనులు ప్రారంభం

- టీబీ డ్యాం గేట్లు ఏర్పాటుకు శ్రీకారం
- నూతనంగా 33 గేట్లు మార్చేందుకు చర్యలు
- ఏపీ వాటా రూ.20 కోట్లు నిధులు విడుదల
- జపాన్ నుంచి బేరింగులు దిగుమతి
- 2026 జూన్ ఆఖరిలోపు పనులు పూర్తయ్యేలా ప్లాన్



**తుంగభద్ర జలాశయం నూతన గేట్లు ఏర్పాటుకు.. డ్యాం అధికారులు శ్రీకారం చుట్టారు. టీబీ డ్యాం బోర్డు అధికారులు ప్రత్యేక పూజలు చేసి పనులను ప్రారంభించారు. కాంట్రాక్టు సంస్థ పాత గేట్లు తొలగించే పనులకు అంకురార్పణ చేశారు. రూ.44 కోట్లతో చేపట్టే పనులు గుజరాత్‌కు చెందిన హార్డ్‌వేర్ టూల్స్ సంస్థ చేపట్టింది. ఎట్టి పరిస్థితుల్లో జూన్ ఆఖరిలోగా గేట్లు అమర్చడం పూర్తి చేసేందుకు బోర్డు ఇంజనీర్లు పక్కా ప్రణాళిక తయారు చేశారు. దీంతో జనవరి 10వ తేదీ వరకు సాగుకు నీరు అందించి, ఆ తర్వాత అవసరాన్ని బట్టి తాగునీరు మాత్రమే ఇస్తామని తేల్చి చెప్పారు. గేట్లు ఏర్పాటు కోసం ఆంధ్ర వాటా నిధులు రూ.20 కోట్లు విడుదల చేసింది. ఇంకా కర్ణాటక వాటా నిధులు విడుదల చేయాల్సి ఉంది.**

**హాలహర్వి, డిసెంబరు 9, ప్రభాతవార్త;**
ఆంధ్ర, కర్ణాటక రాష్ట్రాల ప్రధాన నీటి ఆధారమైన తుంగభద్ర జలాశయానికి మొత్తం 33 గేట్లు ఉన్నాయి. గత ఏడాది ఆగస్టు నెలలో 19వ గేటు కొట్టుకు పోవడంతో డ్యాం భద్రతపై పలు అనుమానాలు తలెత్తాయి. కేంద్ర జల సంఘం (సీడబ్ల్యూసీ) నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎస్‌డీఎస్‌ఏ) డ్యాంను క్షేత్ర స్థాయిలో తనిఖీ చేసి ఏకే బజాజ్ కమిటీ సిఫార్సులు మేరకు గేట్లు ప్రాజెక్టుల సామర్థ్యంపై టీబీ బోర్డు అధ్యయనం చేసింది. గేట్లు సామర్థ్యం నిర్ధారణ వీడియోగ్రఫీ ఎంపీటీ అల్ట్రా సోనిక్ డీపీటీలో అనుభవం, నైపుణ్యం కలిగిన కేఎస్ఎన్‌డీపీ సర్వీసెస్ సంస్థ అధ్యయనం చేసింది. 2024 ఆగస్టులో కొట్టుకుపోయిన 19వ గేటుతో పాటు మరో 32 గేట్ల సామర్థ్యాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ప్రతిగేటుకు 15 రకాల పరీక్షలు నిర్వహించారు. డ్యాం గేట్లు భారీగా తుప్పు పట్టి భారీగా రంధ్రాలు ఏర్పడ్డాయని కొన్ని ప్రదేశాల్లో రంధ్రాల వల్ల గేట్లు బాగా తుప్పు పట్టాయని ఆ సంస్థ ఇచ్చిన నివేదికలో వెల్లడించింది. గేట్లు సామర్థ్యం 45 ఏళ్ల కాగా తుంగభద్ర జలాశయం గేట్లు 75 ఏళ్ల దాటడంతో మొత్తం గేట్లన్నీ మార్చాల్సిన అవసరం ఎంతైనా ఉందని వివరించారు. నివేదిక ఆధారంగా జలాశయంలో 33 గేట్లు తొలగించి వాటి స్థానంలో కొత్త గేట్లు ఏర్పాటు చేసేందుకు టీబీ డ్యాం అధికారులు శ్రీకారం చుట్టారు.



జపాన్ నుంచి బేరింగులు దిగుమతి తుంగభద్ర జలాశయంకు ఏర్పాటు చేసే గేట్లకు బేరింగులు ఎంతో కీలకం. మనదేశంలో అధునాతన సాంకేతిక పరిజ్ఞానంతో తయారు చేసిన బేరింగులు అందుబాటులో లేకపోవడంతో జర్మనీ నుంచి దిగుమతి చేసుకోవాలనుకున్నారు. అక్కడ కూడా అదే పరిస్థితి ఉండడంతో ఒక్కో గేటుకు 12 చొప్పున 33 గేట్లు గానూ 396 బేరింగులు జపాన్ నుంచి దిగుమతి చేసుకున్నట్లు డ్యాం అధికారులు తెలిపారు. ఇందుకోసం రూ.2.50 కోట్లు నిధులు ఖర్చు చేశారు. గేట్లు ఎత్తడం, దించడంతో అత్యంత కీలకమని అందుకే బేరింగులు

## ఈ నెల 13న వాజ్‌పేయ్ విగ్రహం ప్రతిష్ట

**నంద్యాల, డిశంబరు 9,ప్రభాతవార్తప్రతినిది:**
బారత దేశ అబివృద్దికి పాటుపడిన మహనీయుడు బారత దేశానికి దొరికిన అణిముత్యము బారత రత్న మాజీ ప్రదాన మంత్రి అటల్‌బిహారి వాజ్‌పేయ్‌ని నంద్యాల జిల్లా బిజేపి అద్యక్షలు అబిరుచి మధు అన్నారు. సోమవారము నంద్యాలో పార్టి కార్యాలయంలో అయన విలేకర్లతో మాట్లాడుతూ రాష్ట్ర పార్టి అదేశాలమేరకు రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో అటల్‌జీ సందేశ యాత్రను అయనను స్మరించుకుంటు వివద కార్యక్రమాలు నిర్వహిస్తునాన్రమన్నారు. ఇందులో బాగంగా ప్రతి జిల్లాలో మాజీ ప్రదాని అటల్ బిహారి వాజపేయ్ విగ్రహాలు ప్రతిష్టిస్తున్నామన్నారు. నంద్యాలోప్రభుత్వం అసుపత్రి ఎదుట ఈ నెల 123వ తేదిన శనివారము ఉదయం 9.30నిమిషాలకు మాజీ ప్రదాని అటల్‌బిహారి వాజపేయ్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. కూటమి నేతలు తెలుగు దేశం బిజేపి జనసేన నేతుల సమన్వయముతో విగ్రమ ప్రతిష్ట కార్యక్రమం విజయవంతము చేస్తామని అన్నారు. బారతదేశానికి దొరికిన అణిముత్యము బారత రత్న అటల్‌బిహారి వాజపేయ్ అని కొనియాడారు. 2014లోబారత రత్నబిరుదును అందుకున్నారు. అనారోగ్యము 2018లో మృతి చెందారు. అందుకే అయనచేసిన సేదవలకు గుర్తుగా విగ్రహాలుఏ ఏర్పాటు చేస్తున్నామన్నారు.



## వేసవిలో ఆదోనికి..
# తాగునీటి గండం..!?



**ఆదోని పట్టణానికి రాబోవు వేసవికాలంలో త్రాగునీరు అందని పరిస్థితి ఉంటుందని ప్రజలు అనుమానాన్ని వ్యక్తం చేస్తున్నారు దాదాపు రెండున్నర లక్షల జనాభా ఉన్న ఆదోని పట్టణానికి మరియు చుట్టుపక్క ప్రాంతాలనుండి ప్రతిరోజు వేలాదిమంది వివిధ పనుల నిమిత్తం పట్టణానికి వస్తుంటారు వీరి అవసరానికి తగినన్ని నీటిని అందించడంలో ఆదోని పురపాలక సంఘం విఫలమవుతుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు**

**ఆదోని విద్య, డిసెంబరు 9, ప్రభాతవార్తః**
పట్టణానికి సమీపంలోని బసాపురం గ్రామం వద్ద 2007వ సంవత్సరం పట్టణ దాహార్తి తీర్చడం కోసం దాదాపు 3110 మిలియన్ లీటర్ల కెపాసిటీ కలిగిన సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ నిర్మాణం పూర్తయింది అయితే ఇటీవలే ఈ సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ గట్లు బలహీన బడి పూర్తిగా కృంగిపోయాయి దీంతో ఎస్ ఎస్ ట్యాంక్ నందు మీరు నిలుపుకునే సామర్థం పూర్తిగా కోల్పోయింది 100 ఆర్ట్స్ పవర్ కలిగిన ఐదు మోటర్ల ద్వారా నిరంతరం ఎస్ ఎస్ ట్యాంక్ నింపవలసి ఉండగా కేవలం ఒకటి రెండు మోటార్ల ద్వారానే ట్యాంకుకు నీటి సరఫరా తుంగభద్ర దిగువ కాలువ నుండి అవుతుంది ఇప్పటికే పట్టణ శివారు మురికి వాడలకు నాలుగైదు రోజులకు ఒకసారి నీటిని సరఫరా చేస్తున్నారు ఎస్ ఎస్ ట్యాంక్ నందు కేవలం 1000 మిలియన్ లీటర్లు మాత్రమే మీరు నిల్వ ఉండగా తుంగభద్ర జలాశయా క్రష్ గేట్లు మరమ్మత్తు కారణంగా జనవరి నుండి ఎల్ ఎల్ సి కెనాల్ కు నీటి సరఫరా నిలిపివేస్తున్నట్లు తుంగభద్ర బోర్డు ప్రకటించింది దీంతో ఆగస్టు నెల వరకు ఆగస్టు నెల వరకు ఎల్ఐసి లో నీటి సరఫరా ఆగిపోతుంది ఎస్ ఎస్ ట్యాంక్ సామర్థం లేక ఎల్ఐసి లో నీళ్ల లేకపోవడంతో నీటి సరఫరాకు తీవ్ర విఘాతం కలిగే అవకాశం ఉందని పలువురు భావిస్తున్నారు పట్టణానికి రోజుకు 25 మిలియన్ లీటర్ల నీళ్ల సరఫరా కావాల్సి ఉండగా ఇప్పుడు కూడా అందులో సగం నీటిని కూడా సరఫరా చేయలేని పరిస్థితి నెలకొంది.
తాత్కాలిక ఎస్ ఎస్ ట్యాంక్ గట్లను ఇసుక బస్తాలతో పటిష్టపరుస్తున్న పనులను పర్యవేక్షించడానికి వచ్చిన ఆదోని పురపాలక సంఘం ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గోపీనాథ్ ప్రభాతవార్తతో మాట్లాడుతూ ట్యాంక్ నీటిమట్టాన్ని 50 శాతం వరకు నింపేందుకు కృషి చేస్తున్నామని గట్లు పటిష్టపరిచి వేసవికి త్రాగునీరు అందించడానికి కృషి చేస్తామని అన్నారు ఈ గట్లు ఇసుక బస్తాలతో పటిష్ట పరచడానికి దాదాపు ఒక కోటి 20 లక్షల రూపాయలు నిధులు నిధులువెచ్చిస్తున్నామని ఆయన అన్నారు సాధ్యమైనంతవరకు రాబోవు వేసవికాలంలో ఆదోని పట్టణానికి నీటి కొరత రాకుండా చూస్తామని అన్నారుఏఈ బ్యులా తదితరులు ఉన్నారు.



# నకిలీ మందుల విక్రయాలను అరికట్టాలి: కలెక్టర్ డా. ఏ. సిరి

**: కర్నూలులో కొత్త డ్రగ్స్ కంట్రోల్ లేబరేటరీ భవనాల ప్రారంభం**

**కర్నూలు, హాస్పటల్ డిసెంబర్ 9 ప్రభాతవార్త:**
నకిలీ మరియు కాలం చెల్లిన మందుల విక్రయాలను పూర్తిగా అరికట్టలనీ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఏ. సిరి సూచించారు. మంగళవారం విజయవాడ నుండి రాష్ట్ర వైద్య-ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వర్చువల్‌గా కర్నూలు, విశాఖపట్నం ప్రాంతీయ లేబరేటరీలతో పాటు మొత్తం 9 డిప్యూటీ డైరెక్టర్, ఏడి కార్యాలయాలను ప్రారంభించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ నిధులతో ఇవి ఆధునిక సదుపాయాలతో నిర్మించబడినట్లు అధికారులు తెలిపారు. కర్నూలులో ప్రభుత్వ ప్రాంతీయ కంటి ఆసుపత్రి సమీపంలో రూ.2.78 కోట్ల వ్యయంతో నిర్మించిన కొత్త డిప్యూటీ డైరెక్టర్, డ్రగ్స్ కంట్రోల్ కార్యాలయం మరియు రీజనల్ లేబరేటరీ భవనాలను కలెక్టర్ సిరి, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరిత కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా



కలెక్టర్ ఔషధ దుకాణ యజమానులతో మాట్లాడుతూ నకిలీ మందులు, కాలం చెల్లిన మందులను విక్రయించరాదని హెచ్చరించారు. ప్రజలు యాంటీబయాటిక్స్‌ను అవసరం లేకుండా అధిక మోతాదులో ఉపయోగించడం వల్ల రోగనిరోధక శక్తి తగ్గుతోందని, డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు అమ్మకూడదని తెలిపారు. త్వరలో లేబరేటరీకి ఇంకా అత్యాధునిక పరికరాలు అందనున్నాయని చెప్పారు. ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ రాష్ట్ర కూటమి ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం కోసం పలు చర్యలు తీసుకుంటోందని, పేదలకు రూ.25 లక్షల వరకు ఉచిత వైద్యం అందిస్తోందని తెలిపారు. విదేశాల్లో ప్రిస్క్రిప్షన్ లేకుండా మందులు కొనలేమని, అయితే మన దగ్గర విచ్చలవిడిగా కొనుగోలు జరుగుతుండడంతో దీన్ని నియంత్రించాలని సూచించారు. కార్యక్రమంలో డీఎంహెచ్‌వో భాస్కర్, డీసీహెచ్ఎస్ జాఫ్రుల్లా, డిప్యూటీ డైరెక్టర్ నాగ కిరణ్ కుమార్, ఏడి హరిహర తేజ, డ్రగ్ ఇన్స్పెక్టర్ హనుమన్న తదితరులు పాల్గొన్నారు.

# భారీ అగ్నిప్రమాదం..!

**: కాలి బూడిదైన పత్తి**

**ఆదోని డిసెంబర్ 09 ప్రభాతవార్త:**
ఆదోని పట్టణం చివర్లో ఉన్న హరి కాటన్ జిన్నింగ్ లో కరెంట్ సర్క్యూట్ వలన భారీ అగ్ని ప్రమాదం సంఘటన మంగళవారం చోటుచేసుకుంది. కరెంట్ సర్క్యూట్తో జిన్నింగ్ అంటుకోవడంతో రు కోట్లలో ఆస్తి నష్టం వాటిల్లిందని జిన్నా యజమాని హరి అన్నారు. విద్యుత్ మంటలను ఫైర్ సిబ్బంది అదుపు చేశారు. కరెంట్ సర్క్యూట్తో దాదాపు రెండు కోట్ల పైచిలుకు హస్తి నష్టం జరిగి ఉంటుందని.. ఫైర్ ఆఫీసర్ వీరాంజనేయులు అన్నారు. అయితే ఇది షార్ట్ సర్క్యూటా.. లేదా ఇతర కారణాలా.. తెలియాల్సి వుంది



# మహిళల స్వశక్తీకరణకు.. ప్రోత్సాహం

**మహిళలు ప్రతిభ, ఆత్మవిశ్వాసంతో ఎదగాలని పిలుపు: మహిళా కమిషన్ చైర్‌పర్సన్**

**కర్నూలు, డిసెంబర్ 09, ప్రభాతవార్త :**
మహిళలు స్వశక్తితో సామాజిక-ఆర్థిక రంగాల్లో ఎదిగి భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలవాలని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్‌పర్సన్ రాయపాటి శైలజ తెలిపారు. నగరంలోని సూర్యభవన్ దేవాలయం సమీపంలోని శక్తి సదన్‌ను ఆమె మంగళవారం సందర్శించారు. వసతి గృహంలోని మహిళలతో మాట్లాడి వారి పరిస్థితులను తెలుసుకున్న చైర్‌పర్సన్, అవసరమైన వారికి లీగల్ కౌన్సిలింగ్, సైకలాజికల్ సపోర్ట్ అందించాలని అధికారులకు సూచించారు. వసతి గృహ నిర్వహణ విధానం, రోజువారీ రికార్డులు, హాజరు పట్టికలు, మూమెంట్ రిజిస్టర్లు సహా అన్ని విభాగాలను సమీక్షించారు. వంటగది, పడకగదులు, చేతి అల్లిక యూనిట్లు, కుట్టు విభాగాలు, శిక్షణ విభాగాలను పరిశీలించి అవసరమైన సూచనలు చేశారు. ప్రభుత్వం మహిళల స్వశక్తీకరణ కోసం జాన్-ధన్ ఖాతాల్లో నెలకు జమ చేసే ..500 డిపాజిట్లు సక్రమంగా చేరుతున్నాయో పరిశీలించి, ఖాతాల వివరాలు నవీకరించాలని ఆమె ఆదేశించారు. ధైర్యం, విద్య, ఉపాధి మహిళల అభివృద్ధికి మూలస్తంభాలని పేర్కొన్నారు. ప్రభుత్వం మహిళల భద్రత, విద్య, ఉపాధి కోసం సమగ్ర చర్యలు తీసుకుంటోందని ఆమె తెలిపారు. మహిళలు తమ ప్రతిభపై విశ్వాసం పెంచుకొని ముందుకు సాగాలని ఆకాంక్షించారు. శక్తి సదన్ నుంచి చదివి ఉద్యోగాలు సాధించిన మహిళలను రాయపాటి శైలజ అభినందించారు. ఇక్కడి నుంచి నలుగురు పోలీస్ శాఖలో, నలుగురు నర్సింగ్ రంగంలో, మరికొందరు ఐసిడీఎస్ విభాగంలో ఉద్యోగాలు పొందినట్లు పేర్కొన్నారు. ప్రస్తుతం పలువురు యువతులు డీఎస్సీ మరియు ఇతర పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్నందున హర్షం




వ్యక్తం చేశారు. వసతి గృహానికి స్వంత భవనం కోసం స్థల కేటాయింపుపై ఎన్జీవోలు విజ్ఞప్తి చేయగా, సమస్యను అధికారుల దృష్టికి తీసుకెళ్లి సానుకూల చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఐసిడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్, శక్తి ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రతినిధులు మరియు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# మంత్రాలయంలో.. మహా మాయగాళ్లు..!

**: నాడు సామాన్యులు.. నేడుకోటీశ్వరులు**
**: బినామీ పేర్లతో కోటీశ్వరులు అవుతున్న వైనం**
**: ఎలా కోటీశ్వరులు అయ్యారో రాఘవేంద్రుడికే తెలియాలి,**
**: అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా.. మంత్రాలయం?**



**మంత్రాలయం టౌన్ డిసెంబర్ 09, ప్రభాతవార్త :**
పవిత్ర పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీరాముడు పాదం మోపిన ధన్య భూమి, రాఘవేంద్ర స్వామి జీవ సమాధి అయినటువంటి పవిత్ర పుణ్యక్షేత్రంలో నాడు సామాన్యులుగా మంత్రాలయంకు విచ్చేసి నేడు కొంతమంది కోటీశ్వరుల వైనం ఏ విధంగా జరిగిందో ఆ రాఘవేంద్రుడికి తెలియాలి అని గ్రామస్తులు అంటున్నారు. అలాగే నేడు రాఘవేంద్ర



స్వామి మఠం మునకు దీటుగా, భారీగా అంతస్తులుగా లార్జెల్ నిర్వహిస్తూ భక్తులను నిలువ దోపిడి చేస్తున్న పట్టించుకునే నాధులే కరువయ్యారని భక్తులు ఆవేదన చెందుతున్నారు. అంతే కాకుండా లార్జ్ నిర్మాణదారులు కోట్లు సంపాదించి లీజులు ఇవ్వడం వారు నడపక పోవడంతో పాటు లీజులకిచ్చి వారికి రావలసిన సొమ్మును రాబట్టుకోవడం మరోవైపు, ఇదిలా ఉండగా..

• వివరాలు 2లో



# తల్లిదండ్రులకు ఉన్న బాధ్యత ప్రపంచంలో ఎవ్వరికి వుండదు..!

**: నందికొట్కూరు సిడిపిఓ మంగావలి : విలువలతో కూడుకున్న విద్యను బాలికలు అభ్యషించాలి ; మండల విద్యాశాఖాధికారి పి.సుభాన్**




**పగిడ్యాల, డిశంబరు 9, ప్రభాతవార్త :** తల్లిదండ్రులకు ఉన్న బాధ్యత ప్రపంచంలో ఎవ్వరివుండదనీ నందికొట్కూరు సిడిపిఓ బిప మంగావలి అన్నారు. స్థానిక శ్రీశక్తిభవనంలో మంగళవారం సాయంత్రం జిల్లా మహిళా అభివృద్ధి శిశుసంక్షేమం, జిల్లా బాలల పరిరక్షణ విభాగం అధ్వర లో బాల్యవివాహాల వల్ల వచ్చే అనార్థలపై ఐసిడిఎస్ సూపర్‌వైజర్ శేషమ్మ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సిడిపిఓ మంగవల్లి మాట్లాడుతూ జీవనవిధానంలో ఎంతో మార్పువచ్చిందనీ, అన్నీపనులు శారీరకశ్రమ చేయడం వల్లఆరోగ్యంగా వుండేవారన్నారు. ఎంఈఓ పి.సుభాన్ మాట్లాడుతూ విలువలతో కూడుకున్న విద్యను బాలికలు అభ్యషించాలన్నారు. గతంలో భర్త మృతి చెందితే భార్యపాటే చితిలోమృతి చెందేదనీ, సతీసహగమనం సంఘ సంస్కర్తల ఉద్యమ ఫలితంగా రూపుఆసిపోయిందన్నారు. ఆరోగ్యంపట్ల జాగ్రత్తగా వుండాలనీ, 18యేళ్ల అమ్మాయికి, 21యేళ్ల అబ్బాయి వయసు వచ్చేవరకు వివాహం చేసుకోరాదనీ, అలా చేసుకున్నట్లైతే బాల్యవివాహల నిరోదచట్టం కింత శిక్షా అర్హులవుతారన్నారు. బాలలహక్కుల పరిరక్షణ అధికారి దర్గయ్య మాట్లాడుతూ బాలికలు బాగా చదువుకోవాలి, తమ కాళ్ళపై తాము నిలబడాలనే లక్ష్యం పెట్టుకోవాలన్నారు. బాగా చదుకుని మండలంలో కస్తూర్బా విద్యాలయం బాలికలు పరీక్షలలో టాపర్‌గా నిలవాలన్నారు. ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యాధికారి డాక్టర్ అనిల్ మాట్లాడుతూ వీరేశలింగం పంతులు, సావిత్రిబాయి పూలే కొంత మంది సంఘసంస్కర్తలపోరాట ఫలితంగా సాంఘీక దురాచారాలు రూపుమాసిపోయా యన్నారు. సెల్‌ఫోన్, ఇన్స్టాగ్రాం, చాటింగ్ ఈలాంటివి మానకోవాలన్నారు. ఎంపిడిఓ సుమిత్రమ్మ మాట్లాడుతూ బాలికలు బాగా చదువుకుంటే మీ తల్లిదండ్రులు సంతోషపడుతారనీ, మీరు బాగా చవువుకునేందుకు వారు బాగా కష్టపడుతున్నారన్న విషయం మరిచిపోరాదన్నారు. అంగన్వాడీ టీచర్ సుధారాణి పాటిన " వేధంలా ఘోషించే గోదావరి, అమర దామంగాలా షోభిల్లే రాజమహేంద్రి' పాట ఆకట్టుకుంది. విద్యార్థిని బి.మహాదేవి పాటిన " అమ్మరాతి బొమ్మవా కన్నావా నన్నుకొన్నావా " అనే పట అందరి హృదయాలను కలిచివేసింది. అదేవిధంగా నె హ్రూనగర్ .ఈ కార్యక్రమంలో మహిళా సంరక్షణ కార్యదర్శి నళిని, శ్రీశైలం నీటిముంపు నిరుద్యోగుల సంఘం మాజీ జిల్లా కార్యదర్శి జి.వెంకటేశ్వర్లు, మండలంలోని అంగన్వాడీ టీచర్లు, కస్తూర్భా విద్యాలయం బాలికలు పాల్గొన్నారు.



## మంత్రాలయంలో.. మహా మాయగాళ్లు..!

**(మొదటి పేజీ తరువాయి ) :** శ్రీ మఠం సముదాయాలు ఆన్లైన్లో భక్తులకు అందని ద్రాక్షగా మారడంతో, ఇదే అదునుగా భావించి ప్రైవేటు లాడ్జిలు అసాంఘిక కార్యకలాపాలకు నిలయంగా మారిందని భక్తులు ఆవేదన చెందుతున్నారు. చివరికి శ్రీ మఠం దుకాణాలు సైతం స్థానికులకు అందని ద్రాక్షగా మారిందని గ్రామస్తులు అంటున్నారు. అలాగే రాఘవేంద్ర 25 సంవత్సరాల క్రితం పేదవారిగా ఉన్నవాళ్లు,నేడు కోటీశ్వరులు ఎలా అయ్యారో ఆ రాఘవేంద్రుడికే తెలియాలి మరి, ఇప్పటికైనా సంబంధిత అధికారులు మంత్రాలయం, మాయగాల్ల కోటీశ్వరులపై జర చూడరా అని విచ్చేసి భక్తులు గ్రాములు గ్రామస్తులు అంటున్నారు. మరి ఇంత జరుగుతున్నా సంబంధిత అధికారులుడబ్బుకు అమ్ముడు పోయారా? మాకు రావలసిన సొమ్ము వచ్చింది, పత్రికల్లో కథనం వచ్చింది మేము విచ్చేసాము మా సొమ్ము మాకు ఇవ్వండి ఎవరు ఎటు పోతే మాకేంటి అన్న రీతిలో సంబంధిత అధికారులు వ్యవహరించరాదని గ్రామస్తులు భక్తులు అంటున్నారు. పవిత్ర పుణ్యక్షేత్రం ఈ విధంగా తయారవుతుంటే మనోభావాలు దెబ్బ తింటూ ఉంటే రాఘవేంద్ర ఈ అధికారులను ఈ అసాంఘిక కార్యకలాపాలను నీవే అరికట్టాలని రాఘవేంద్రునికి మొరపెట్టుకుంటున్నారు. మరి సంబంధిత అధికారులు ఏ విధంగా స్పందిస్తారో వేచి చూడాల్సిందే మరి,

## తుంగభద్ర జలాశయం గేట్ల.. పనులు ప్రారంభం

**(మొదటి పేజీ తరువాయి ) :** జపాన్ నుంచి బేరింగులు దిగుమతి చేసుకున్నట్లు డ్యాం అధికారులు తెలిపారు. డ్యాం నిర్వహణ, మరమ్మతులు వంటి పనులకు ఏపీ ప్రభుత్వం 55 శాతం, కర్ణాటక ప్రభుత్వం 45 శాతం వాటా నిధులు చెల్లించాల్సి ఉంటుంది. జలాశయం 33 గేట్లలో ఏపీ నిర్వహణలోకి 15 గేట్లు, కర్ణాటక నిర్వహణలోకి 18 గేట్లు వస్తాయి. మొత్తం 33 గేట్లు కొత్తగా ఏర్పాటు కోసం రూ.44 కోట్లతో ప్రతిపాదనలు తయారు చేశారు. ఇందులో ఏపీ వాటా నిధులు రూ.20 కోట్లు నిధులు ఇప్పటికే టీబీపీ బోర్డు విడుదల చేసినట్లు ఏపీ ఇరిగేషన్ ప్రాజెక్టు మెకానిక్ అధికారులు తెలిపారు. అయితే ఈ నిధుల విషయంపై కర్ణాటక ప్రభుత్వానికి లేక రాశామని, రెండు మూడు రోజుల్లో కర్ణాటక ప్రభుత్వ నిధులు విడుదల చేస్తుందని డ్యాం అధికారులు తెలిపారు.

## బాల్య వివాహాలు చట్టరీత్యా నేరం



**మహానంది, డిసెంబరు 9, ప్రభాతవార్త:** బాల్య వివాహాలు చట్టరీత్యానేరమని ఆత్మకూరు సీడీపివో కోటేశ్వరమ్మ తెలిపారు. మంగళవారం మహానంది మండలం గాజులపల్లె గ్రామంలో జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో బాల్య వివాహాలు, ఫోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. బాల్యవివాహాల నిరోధకచట్టం 2006 ప్రకారం బాలుడికి 21, బాలికలకు 18 సంవత ్సరాలు నిండకముందు పెండ్లిచేయడం నేరమన్నారు. బాల్యవివాహాలు సామాజికంగా, ఆర్థికంగా శారీరకంగా మానసికంగా తీవ్ర దుష్పరి ణామాలకు దారితీస్తాయని తెలిపారు. జిల్లా బాలల సంరక్షణ విభాగం అధికారి సునీల్‌కుమార్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్ కవిత, అంగన్‌వాడీ కార్యకర్తలు, ఉపాధ్యాయులు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## దొంగతనం కేసు నమోదు

**కొలిమిగుండ్ల, డిసెంబరు 9, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని చింతాలయపల్లె గ్రామంలో ఎస్ వెంకటకృష్ణారెడ్డి అబ్దులాపురం గ్రామానికి వెళ్లదారి మసీదుపక్కలో ఉన్న తన రేకులషెడ్డులో 18 పొట్టెళ్ళను పెట్టుకొని ఉండగా అందులో నుండి సుమారు రూ.60 వేలు విలువచేసే నాలుగు పొట్టెళ్ళను గుర్తుతెలియని వ్యక్తులు ఎత్తుకుపోయారని మంగళవారం కొలిమిగుండ్ల పోలీస్‌స్టేషన్‌లో ఎస్ వెంకటకృష్ణారెడ్డి ఫిర్యాదుచేయగా పోలీసు స్టేషన్‌లో దొంగతనం కేసు నమోదుచేసినట్లు కొలిమిగుండ్ల ఇన్‌స్పెక్టర్ అఫ్ పోలీసు తెలిపారు.

## కోరుమాన్‌పల్లెలో వరకట్నకేసు నమోదు

**కొలిమిగుండ్ల, డిసెంబరు 9, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల పరిధిలోని కోరాన్‌మన్‌పల్లె గ్రామంలో షేక్ షబాన బేగం అను మహిళను తన భర్త మస్తాన్‌వలి, అత్తమామలు మానసికంగా శారీరకంగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని అదనపు కట్నం తీసుకురావాలని బెదిరిస్తున్నారని కొలిమిగుండ్ల పోలీస్‌స్టేషన్‌కు వచ్చి షేక్ షబాన బేగం ఇచ్చిన ఫిర్యాదుమేరకు వరకట్నకేసు నమోదుచేసినట్లు కొలిమిగుండ్ల ఇన్‌స్పెక్టర్ అఫ్ పోలీసు తెలిపారు.

## మత్తుపదార్థాల వల్ల యువత జీవితాలు నాశనం కావోద్దు



**కర్నూలు విద్య, డిసెంబరు 9, ప్రభాతవార్త:** విశ్వహిందూ పరిషత్, మాతృశక్తి ఆధ్వర్యంలో జరుగుతున్న నషాముక్త అభియాన్‌లో భాగంగా మంగళవారం కెవిఆర్ కళాశాల సమావేశ ప్రాంగణంలో విశ్రాంత ప్రిన్సిపాల్ పార్వతి మాట్లాడుతూ భారతదేశం నేడు అత్యధికంగా యువశక్తి కలిగి ఉందని కానీ ఆ యువత సరైన దారిలోనడవకుండా వ్యసనాల బారీనపడి తమజీవితాలను అంధకారం చేసుకుంటున్నాయని అవేదన వ్యక్తం చేశారు. గురువులు నేర్పిన విద్యను చక్కగా నేర్చుకునే యువతకు ఏఐటెక్నాలజీ అధారంగా మరెన్నో అవకాశాలున్నాయని వాటిని సద్వినియోగం చేసుకొని తమజీవితాలను సరైనమార్గంలో పయనించి ఉన్నతశిఖరాలకు చేరాలని తద్వారా దేశాభివృద్ధికి తోడ్పాడని భారతదేశం విశ్వగురువుగా నిలపడం కోసం నేటి యువత అహర్నిశలు కృషిచేయాలని పిలుపునిచ్చారు, కార్యక్రమంలో కళాశాల లెక్చరర్ సాహిత్య, విశ్వహిందూ పరిషత్ మాతృశక్తి రాష్ట్ర కో కన్వీనర్ జంపాల రాధిక, విశ్వహిందూ పరిషత్ దుర్గావాహిని, రాష్ట్ర కన్వీనర్ పూరిలక్ష్మి, విశ్వహిందూ పరిషత్ విభాగ్ మాతృశక్తి కన్వీనర్ మాళిగి పావని మరియు 150 విద్యార్థినిలు పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ విశ్వహిందూ పరిషత్ రాష్ట్ర మాతృశక్తి కన్వీనర్ గౌరి, విశ్వహిందూ పరిషత్ రాఘవేంద్రస్వామి, ప్రఖండ్ మాతృశక్తి కన్వీనర్ గూడూరు రాధ, 400 మంది విద్యార్థినిలు పాల్గొన్నారు.

## ఓర్వలేక అసత్య ఆరోపణలు

**ఆస్పరి,డిసెంబరు 9,ప్రభాతవార్త:**

టిడిపి పార్టీలో తమ ఎదుగుదలను చూచి ఓర్వలేక నాపై అసత్య ఆరోపణలు చేస్తున్నారని ఆలూరు మార్కెట్‌యార్డు చైర్మన్ వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన ఆస్పరిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతు బిల్లేకల్లులో 212 సర్వే నెంబరులో 6సెంట్ల స్థలం 2012లో ఇజ్రిష్టేషన్ అయిందని, తనపై అధికారులకు ఫిరాయదు చేససిన వపంత రాయుడు కుటుంబం గతంలోనేఅక్కడ ఉన్న స్థలాన్ని ఇతరులకు విక్రయించారన్నారు. అధికారులను తప్పుదోవ పట్టిస్తూ వసంతరాయుడు జిల్లా కలెక్టర్ ను కలవడం తగదన్నారు. గ్రామంలోని తన ప్రత్యర్థులైన వ్యక్తులు సంజీవరాయన్న ఎగదోస్తు తప్పుదోవ పట్టిస్తున్నాఉ. వైసిపి నాయకుడు హానుమంతురెడ్డి శివాలయం స్థలంలో అక్రమంగా ఇల్లు నిఋంచుకొని అమ్ముకున్నారని ఆరోపించారు. వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఇబ్బందులకు గురి చేసి తమ కుటుంబంపై తప్పుడు కేసులు పెట్టారన్నారు.తానవు ఎప్పుడు అవినీతికి పాల్పడలేదన్నారు. టిడిపి పార్టీకి పనిచేసిన సేవలకు గుర్తించి అధిసా ్టనం టిడిపి ఇన్‌చార్జ్ వైకువంఠం జ్యోతి మార్కెట్‌యార్డు చైర్మన్ పదవిని ఇచ్చారన్నారు. అట్టేకల్లు బాబు నాపై ఆరోపణలు చేయడం మానుకొని మంచి ఆలోచనలతో ముందుకు వెళ్ళాలని సూచించారు.

## వైద్యాధికారి సలహాలు తప్పనిసరిగా పాటించాలి



**రుద్రవరం, డిసెంబరు 9, ప్రభాతవార్త:** గర్భవతులు ఎప్పటికప్పుడు వైద్యాధికారి సలహాలు పాటించాలని ఆలమూరు వైద్యాధికారి అమర్నాథ్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండలంలోని ఆలమూరు ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో పిఎంఎస్‌ఎంఎ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈకార్యక్రమంలో వైద్యాధికారి మాట్లాడుతూ ప్రతినెలలో 9, 10 తేదీల్లో గర్భవతులకు వైద్యపరీక్షలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈసందర్భంగా 28 మంది గర్భవతులకు హెచ్‌బి, షుగర్, హిమోగ్లోబిన్ టెస్టు, హెచ్ఐవి, బిపీ పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణి చేశామన్నారు. ఈకార్యక్రమంలో వైద్యాధికారిని నాగ శ్రీజరెడ్డి, ఏఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు, ఆశాలు పాల్గొన్నారు.

## ప్రవేటీకరణ చేయడము దుర్మార్గమైన చర్య

**నంద్యాల, డిశంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి :** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజిలను ప్రవేటీకరణ చేయడము దుర్మార్గమైన చర్యని వైసిపి నాయకుల అరోపించారు. మంగళవారము శిల్పారవిచంద్రరెడ్డినివాసములోవారు విలేకర్లతో మాట్లాడుతూ మెడికల్ కాలేజిలను ప్రవేటీకరణ చేయడాన్ని వ్యతిరేకిస్తు కోటీ సంతకాల సేకరణ కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా చేపడుతున్న నేపద్యములో ఏపిపి విదాన్ని ప్రభుత్వం రద్దు చేయాలని వైసిపి నాయకులు దేశం సుదాకరరెడ్డి రామలింగారెడ్డి సాయినాదరెడ్డి మహిళా విబాగ జనరల్ సెక్రటరీ డాక్టరు శశికళారెడ్డి మున్సుపల్ చైర్మన్ మాబున్నీసా, మాజీ మార్కెట్ యాడు చైర్మన్ పురుశోత్తరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఖాజీగా హాజ్రత్ మౌలానా మహమ్మద్ సైపుల్లా రషాది



**నందికొట్కూరు,డిసెంబరు 9,ప్రభాతవార్త:** నందికొట్కూరు పట్టణ మరియు రూరల్ రాష్ట్ర కూటమి ప్రభుత్వ ఖాజీగా హాజ్రత్ మౌలానా మహమ్మద్ సైపుల్లా రషాది నియమితులయ్యారు. మంగళవారం అల్లూరు గ్రామంలో ఎమ్మెల్యే గిత్తా జయసూర్య నియామక పత్రాన్ని అంద జేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతు ప్రభుత్వం ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని విధులను సక్రమంగా నిర్వర్తించి అందరి మన్ననలు పొందాలని సూచించారు. పదివి కాలం 10 సంవత్సరాలు ఉంటుందన్నారు. ఖాజీగా ప్రభుత్వం తనపై నమ్మకంతో ఇచ్చిన పదవిని సక్రమంగా నెరవేరుస్తానని ఆయన తెలిపారు. మైనార్టీ నాయకులు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, బ్రాహ్మణకొట్కూరు సింగిల్ విండో చైర్మన్ మద్దూరు హారిసర్వోత్తమరెడ్డి లను శాలువలతో పూలమాలలు వేసి ఘనంగా సన్మానించారు. మాజీ ఎంపిటిసీ ఖాజా మొహిద్దీన్, టిడిపి నాయకులు లాడెన్, అబ్దుల్ రజాక్ పాల్గొన్నారు.

## కోటి సంతకాలు గవర్నర్‌కు పంపుతాము

**: మాజీ ఎమ్మెల్యే**



**పత్తికొండ, డిసెంబరు 9,ప్రభాతవార్త:** కూటమి ప్రభుత్వం మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయడాన్ని నిరసిస్తూ ప్రజలు చేసిన కోటి సంతకాలను గవర్నర్‌కు పంపుతామని పత్తికొండ మాజీ ఎమ్మెల్యే శ్రీదేవమ్మ తెలిపారు. మంగళవారం ఆమె స్వగృహంలో జరిగిన విలేకర్ల సమావేశంలో ఆమె మాటాల్డఉతు కూటమి ప్రభుత్వ 18 నెలల పాలనలో ఏఒక్కరు సంతోషంగా లేరని, అన్ని రంగాలను ప్రభుత్వం నీర్వర్యం చేసిందని ఆమె విమర్శించారు. పత్తికొంలో నిర్వహించిన కోటి సంతకాల సేకరణకు ప్రజల నుండి విశేష స్పందన వచ్చిందన్నారు. ఎంపిపి నారాయణదాస్, రాష్ట్ర నాయకులు శ్రీరంగడు, బీసీ జిల్లా నాయకులు సోమశేఖర్, మండల కన్వీనర్ కారం నాగరాజు, కోలంట్ల నాగరాజు, బాస్కర్‌నాయక్, టిఎం.టి.హుస్సేన్, జడ్పీటిసి, ఎంపిపిలు, సర్పంచులు, జిల్లా నాయకులు, నియోజకవర్గ స్థాయి నాయకులు, మడల కన్వీనర్లు, నాయకులు, గ్రామ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## కామ్రెడ్: మాదాల నారాయణస్వామి ఆశయాలను కొనసాగిద్దాం




**నందికొట్కూరు,డిసెంబరు 9,ప్రభాతవార్త:** ఆదర్శ కమ్యూనిస్టు పార్టీ నాయకులు విప్లవ పోరాట యోదులు భూమి భుక్తి దేశ విముక్తి కొరకు జరిగిన స్వతంత్ర పోరాటంలో మరియు తెలంగాణ సాయుధ పోరాటంలో మరియు తెలంగాణ సాయుధ పోరాటంలో శ్రీకాకుళం, గోదావరి,లోయ రైతాంగ ఓరాటలో పాల్గొన్న అమరుదు కామ్రెడ్: మాదాల నారాయణస్వామి ఆశయాలను కొనసాగిద్దామని సిపిఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ పార్టీ జిల్లా కార్యద్శి వై.నరసింహులు పిలుపు నిచ్చారు.మంగళవారం స్తానిక పార్టీ కార్యాలయంలో నారాయణ స్వామి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళీలు అర్పించారు. ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఐఎఫ్‌టియు రాష్ట్ర సహాయ కార్యదర్శి కె.అరుణ్‌కుమార్, జిల్లా అధ్యక్షుడు పి.మజీద్ మియ్య, ఐకెఎంఎస్ జిల్లా నాయకులు రమణయ్య, శివవ,పుల్లన్న, ఎల్లనాయుడు, రాఘవ పాల్గొన్నారు.

## బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ కావాలి



**మిడుతూరు, డిసెంబరు 9, ప్రభాతవార్త:** బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ కావాలి నందికొట్కూరు ప్రాజెక్టు సిడిపివో మంగవళ్ళి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని కేజీబీవీ స్కూల్ నందు సిడిపివో ఆధ్వర్యంలో బాల్య వివాహ రహిత ఆంధ్రప్రదేశ్ 100 రోజుల కార్యక్రమంలో భాగంగా కిషోర బాలికల అవగాహన సదస్సు నిర్వహించారు. ఎంఈవో ఫైజున్నిషా బేగం, చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శ్రీనివాస్,సిడిపివో మంగవళ్ళి మాట్లాడుతు విద్య యొక్క ప్రాముఖ్యతను, బాలబాలికల హక్కుల గురించి, బాల్య వివామాలు చేసినప్పుడు వారికి విధించే శిక్షల గురించి, ఫోక్సోయాక్ట గురించి, విద్యార్థుల్లో క్రమశిక్షణ మంచి ప్రవర్తన గురించి వివరించారు. బాల్య వివాహాల్ల బాలికలకు కలిగే నష్టాల గురించి నాటకీకరణ చేసిన బాలికల అందరికి కేజీబీవీ ప్రిన్సిపాల్ విజయలక్ష్మి బహుమతులు ప్రధానం చేశారు. సూపర్‌వైజర్లు వరలక్ష్మి, రేణుకాదేవి, పాల్గొన్నారు.

## క్రీడలతో ఆనందంతో పాటు ఆరోగ్యం



**తుగ్గలి,డిసెంబరు 9,ప్రభాతవార్త:** క్రీడలు క్రీడాకారులకు ఆనందం ఆరోగ్యంతో పాటు అందరికి స్పూర్తిదాయకంగా ఉంటాయని టిడిపి పార్టీ యువ నాయకుడు మీదే వెంకటేష్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని జొన్నగిరి గ్రామంలో శ్రీశ్రీ దస్తగిరి స్వామి ఉరుసు సంధర్బంగా జూనియర్ క్రీడాకారులకు కబడ్డీ పోటీలను నిర్వహించారు. టిడిపి యువనాయకుడు మీదే వెంకటేష్, సీనియర నాయకుడు సంఘాల బాలన్న, చిన్న, జొన్నగిరి బలరాముడు, మీసాల శేఖర్ లు క్రీడను ప్రారంభించారు. ఆయన మట్లాడుతు గ్రామీణ ప్రాంతంలో కబడ్డీ పోటీలు నిర్వహించడం అభినందనీయమన్నారు. క్రీడాకారులను ప్రోత్సాహించడం ద్వారా కబడ్డీ ఆటపై మరి కోంతమందికి మక్కువ పెరుగుతుందన్నారు. విద్యార్థులు మొబైల్ ఫోన్లకు అలవాటు పడి తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని అలాకాకుండా చిన్న తనం నుంచే క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలని, పట్టుదల ఉంటే ఏదైనా సాధించవచ్చునని, క్రీడా పోటీల్లో ప్రతి ఒక్కరు గెలుపు ఓటమిలను సమానంగా తీసుకొని క్రీడా స్పూర్తిని చాటాలన్నారు. హోరాహోరిగా సాగిన కబడ్డీ పోటీలనుపగిడిరాయి జట్టు ప్రథమ బహుమతి సాధజంచగా విజేతకు విద్యా కమిటీ చైర్మన్ మీదే రవికుమార్, మిద్దె వెంకటేష్ నగదును అందజేశారు. జొన్నగిరి జట్టు రరెండవ బహుమతి సాధించిందజ. రన్నర్స్ జట్టుకు రెండవ బహుమతి దాత మీసాల సూరి నగదును అందజేసి సీల్డ్‌లను అందజేశారు. దండిమేని తులసి, నారాయణ పాల్గొన్నారు.

## విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌కు కంచె ఏర్పాటు చేయండి

**దేవనకొండ, డిసెంబరు 9, ప్రభాతవార్త;**



మండలకేంద్రమైన దేవనకొండలో ప్రమాదకరంగా మారిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ కంచె ఏర్పాటు చేయాలని సీపీఐ పట్టణ సహాయ కార్యదర్శి వి.రాజశేఖర్ డిమాండ్ చేశారు. మంగళవారం దేవనకొండలో ప్రమాదకరంగా మారిన విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్‌ను విద్యార్థి, యువజన సంఘాల నాయకులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ చుట్టూ కంచె ఏర్పాటు చేయకపోవడంతో ప్రజలు, ఇటుగా వెళ్తున్న ప్రయాణికులు భయాందోళన చెందుతున్నారన్నారు. ప్రమాదాలు జరగకముందే ట్రాన్స్ ఫార్మర్‌కు కంచెను ఏర్పాటు చేసేలా అధికారులు రచర్యలు తీసుకోవాలన్నారు. విద్యార్థి, యువజన సంఘాల నాయకులు వీరాంజి, రామాంజినేయులు, భాస్కర్ పాల్గొన్నారు.

## సీసీఐ పత్తికేంద్రాలను పరిశీలించిన తహశీల్దార్

**నందవరం, డిసెంబరు 9, ప్రభాతవార్త:** మండల పరిధిలోని ముగతి గ్రామంలో ఉన్నటువంటి మురారి, నటరాజ్, శివమూర్తి పత్తి జిన్నింగ్ ప్రెస్సింగ్ మిల్లులను నందవరం తహశీల్దార్ శ్రీనివాసులు పరిశీలించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన పత్తి సిసిఐ కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాలన్నారు. పత్తి అమ్మకం దారులను ఆయన వివరాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం మిల్లు యజమానితో మాట్లాడుతూ రోజువారిగా పత్తి ఎన్ని క్వింటాలు కొనుగోలు చేస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. పత్తి కొనుగోలులో ఏదైనా తునికిలలో గానీ, ఖరీదులో గాని సమస్యలుంటే తమదృష్టికి తేవాలని రైతులకు తెలిపారు.

## గ్రామ సమస్యలపై గ్రామ ప్రజల సమావేశం



**నందవరం, డిసెంబరు 9, ప్రభాతవార్త:** మండల పరిధిలోని టీ చామలగూడూర్ గ్రామంలో ప్రజలు తెలుగుదేశం పార్టీ నాయకుడు వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి ప్రజలు అధికార పార్టీ నాయకులు కలిసి సమస్యలు పరిష్కరించుకోవడం జరిగింది. తడిచెత్త పొడిచెత్త గ్రామంలో తరలించడానికి ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర్‌రెడ్డి ట్రాక్టర్ ట్రాలీ ఇవ్వడం జరిగిందనా న్నారు. నిరుపేదలకు సుమారు 106 గృహాలు మంజూరు చేసిన ఏకైక ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ ప్రజలు అధికార పార్టీ నాయకులు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువ నాయకుడు నారా లోకేష్, ఎమ్మెల్యే బివి జయనాగేశ్వర్‌రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈకార్యక్రమంలో టీడీపీ నాయకుడు శ్రీనివాసరెడ్డి, గోపాల్‌రెడ్డి, వెంకటరామిరెడ్డి, మాజీ ఎంపిటిసి నరసింహులు, కడియాల పెద్దయ్య, మునిస్వామి, కడియాల తిమ్మప్ప, బూత్ కన్వీనర్లు మధు, సురేష్, సోమన్న, రామాంజిని, సతీష్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సిఎం సారు మాపై కరుణ చూపండి




**నందవరం, డిసెంబరు 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన మాట ప్రకారం మద్యం దుకాణాలపై టెండర్లు వేశారు. టెండర్లలో పాల్గొని ఎమ్మిగనూరు నియోజకవర్గం నందవరం మండలం షాపునం.59 మంజు వైన్ షాపు మాచాని వెంకటేశ్వర్లు దక్కించుకున్నారు. ఆయన విలేఖరులతో మాట్లాడుతూ మద్యం అమ్మకాలపై ప్రభుత్వం ఇచ్చిన 20 శాతం మార్జిన్ హామి మేరకు రాష్ట్రంలో వైన్‌షాపుదార్లు టెండర్లు వేల సంఖ్యలో పాల్గొన్నారు. టెండరులలో షాపులు దక్కించుకున్న మద్యం లైసెన్సు దారులకు ప్రభుత్వం 10 శాతానికి తగ్గించి ప్రతిషాపు యజమాని ప్రతినెల రూ.3 లక్షలు నష్టపోయామన్నారు. మళ్లి నాలుగు నెలల తరువాత 10 శాతాన్ని ప్రభుత్వం 14శాతానికి మాత్రమే ఆదాయాన్ని పెంచిందన్నారు. అయినా మద్యం దుకాణాలపై వస్తున్న నష్టం మాకు తప్పలేదన్నారు. అంతేకాకుండా లైసెన్సు దారులకు అదనంగా ఫర్ మెంట్ రూం నోటిఫికేషన్‌లో లేని అంశాన్ని తెచ్చి మరలా రూ.9 లక్షల రూపాయల పెనుభారాన్ని మోపిందన్నారు. ఈచర్యల వల్ల కర్నూలు జిల్లాలో దాదాపు 10 దుకాణాలు మూతపడ్డాయనే సమచారం ఉంది. దాదాపు రూ.50 లక్షలు పెట్టుబడి పెట్టగా ప్రభుత్వ ఇస్తాన్న ఆదాయ శాతాన్ని ఇవ్వకపోవడం మూలంగా నాకు రూ.30 లక్షల మేర నష్టపోయామని షాపు నిర్వహణ కోసం అస్తులు, బంగారం తాకట్టుపెట్టి బయట వడ్డీలకు తెచ్చి మన ప్రభుత్వంపై నమ్మకంతో వ్యాపారం చేస్తే ఈరోజు మా బ్రతుకులు రోడ్డున పడ్డాయని అవేదన వ్యక్తపరిచారు. అప్పుల బాధతో ఆత్మహత్య శరణ్యం అంటూ బోరున విలపించారు. కూటమి ప్రభుత్వం మద్యం దుకాణదారులపై ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలన్నారు. ఇది కేవలం నా ఒక్కడి సమస్య కాదని శ్రీకాకుళం మొదలుకొని చిత్తూరు వరకు రాష్ట్రంలో ప్రతిఒక్క లైసెన్సు యొక్కసమస్య అని విచారం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా వాస్తవ పరిస్థితి గమనించాలని వేడుకుంటున్నాను. కూటమి ప్రభుత్వం అదుకోకపోతే మాకు మరణమే శరణ్యమని ఆయన సిఎంకు లేఖ రాసినట్లు వాపోయారు.

## సాధనతో ఏదైనా సాధ్యమే



**కర్నూలు విద్య, డిసెంబరు 9, ప్రభాతవార్త:** నిరంతరం సాధన చేస్తే ఏదైనా సాధ్యమవుతుందని కాని పని అంటూ లేదని క్లస్టర్ యూనివర్శిటి రిజిస్ట్రార్ డా.జి శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం క్లస్టర్ యూనివర్శిటి సిల్వర్ జూబ్లి కళాశాల ఆంగ్లశాఖ ఆధ్వర్యంలో ఇంగ్లీషు రచయిత జాన్ మిల్టన్ 417వ జయంతి వేడుకులు ఘనంగా నిర్వహించారు. రిజిస్ట్రార్ డా.జి శ్రీనివాస్ మాట్లాడుతూ జాన్ మిల్టన్ ఎంతోఅద్భుతమైన రచయిత ఆయన లాంటివారు అరుదుగా ఉంటారన్నారు. జాన్ మిల్టన్ రచనలు చదివితే ఆంగ్ల విద్యార్థులకు ఆంగ్లం ఈజీగా వస్తుందన్నారు. వైస్ ప్రిన్సిపాల్ బిఆర్ ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ ఇంగ్లీషు భాషపై పట్టున్నవారికి కార్పొరేట్ కంపెనీలు ఎక్కువగా జీతంతో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తున్నాయన్నారు. డీన్ అక్తర్ భాను మాట్లాడుతూ జాన్ మిల్టన్ గొప్ప కవి ఆంగ్ల సాహిత్యానికి ఆయన చేసిన రచనలు అమోఘం అన్నారు. ఆంగ్ల రచయితల్లో జాన్ మిల్టన్ రచనలు ఈనాటికి కూడ వాడుకలో ఉన్నాయంటే ఆయన రచనలు అద్భుంతంగా ఉంటాయన్నారు. ఆంగ్లశాఖ విభాగాధిపతి డా. వై రాజశేఖర్ మాట్లాడుతూ జాన్ మిల్టన్ కవిత్వం యొక్క విశిష్టతను తెలియజేశారు. క్లస్టర్ యూనివర్శిటి ఓఎస్డీ డా.ఎస్ఎం బాష, డా.నాగ్ అరుణ్, సిహెచ్ నాగ సురేష్, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలి




**ఆళ్లగడ్డ, డిసెంబరు 9, ప్రభాతవార్త:** ఈనెల 12, 13, 14 తేదిల్లో తిరుపతిలో జరిగే భారత విద్యార్థి ఫెడరేషన్ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు అజయ్య, కార్యదర్శి లతీఫ్, సహాకార్యదర్శి రాంచరణ్‌లు పిలుపునిచ్చారు. మంగళవారం ఎస్ఎఫ్ఐ రాష్ట్ర మహాసభల పోస్టర్‌లను అవిష్కరించారు. వారు మాట్లాడుతూ ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి విద్యారంగాన్ని సరిగా పట్టించుకోవడం లేదని స్త్రీశక్తి పథకం పెట్టారు గానీ బస్సుల సంఖ్య పెంచడం విస్మరించారన్నారు. దీని వల్ల విద్యార్థులు కళాశాలలకు వెళ్లే సమయంలో ఇబ్బందులు పడుత న్నారన్నారు. నూతన విద్యావిధానం వల్ల విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారని తక్షణమే నూతన విద్యావిధానాన్ని రద్దుచేయాలని రాష్ట్రంలో జీవో నం.77ను రద్దుచేసి పీజీ విద్యార్థులకు కూడ ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం అమలు చేయాలని డిమాండ్ చేశారు. అన్నిసమస్యల పరిష్కారం కోసం భారత విద్యార్థి ఫెడరేషన్ నిరంతరం పోరాడుతుందని తెలిపారు. అలాగే తిరుపతిలో జరిగే రాష్ట్ర మహాసభలను విద్యార్థులు జయప్రదం చేయాలని వారు కోరారు. ఎస్ఎఫ్ఐ మండల కమిటీ సభ్యులు ప్రేమ్, మధు, లోకిత్, మనోజ్, అఫ్రిద్, ఠాగూర్, వసీం, సునీల్ పాల్గొన్నారు.

## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి

**హొళగుంద, డిసెంబరు 9, ప్రభాతవార్త;**

ఖరీఫ్ సీజన్‌లో రైతులు వేసిన పంటలన్నీ నష్టపోయారని, రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని సీపీఐ మండల సమాఖ్య కార్యదర్శి పెద్దహ్యాట మారెప్ప అన్నారు. మంగళవారం ఆయన గ్రామంలో ఈనెల 10వ తేదీన ఆస్పరి చౌరస్తా వద్ద జరిగే రోడ్డు దిగ్బంధం కార్యక్రమానికి సంబంధించిన కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ఖరీఫ్ సీజన్‌లో పత్తి, ఉల్లి, టమోటా, వేరుశనగ, ఆముదం, సజ్జ పంటలను సాగుచేసి నష్టపోవడం జరిగిందన్నారు. నష్టపోయిన రైతులకు ఎకారకు రూ.50 వేలు చొప్పున పంట నష్టపరిహారం అందించాలన్నారు. అలాగే ప్రభుత్వం అరకొరగా పంట పండిన పత్తిని పూర్తి స్థాయిలో సీసీఐ కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయాలన్నారు. పత్తిని క్వింటాల్ రూ.8,160 చొప్పున కొనుగోలు చేస్తామని ప్రకటించిన కేంద్ర ప్రభుత్వం లేనిపోని షరతులను పెట్టి రైతులను ఇబ్బందులకు గురి చేస్తోందన్నారు. ఇప్పటికైనా ఎలాంటి షరతులు లేకుండా రైతుల పత్తి దిగుబడులను కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ నాయకులు కృష్ణ , రంగన్న తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు ప్రమాదానికి గురికాకుండా చూడాలి



**ఆదోని క్రైమ్,డిసెంబరు 9, ప్రభాతవార్త:** ఆదోని పట్టణంలో మున్సిపల్ రోడ్డులో విద్యార్థులు ప్రమాదాల గురికాకుండా అధికారులు జాగ్రత్తలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ పట్టణ కార్యదర్శి దస్తగిరి అధ్యక్షుడు శ్రీకాంత్ కోరారు మంగళవారం మున్సిపల్ కమిషనర్ నాసిర్ హుస్సేన్ కు వినతి పత్రం ఇచ్చారు ఈ సందర్భంగా వారు మాట్లాడారు పట్టణంలో మునిసిపల్, నెహ్రూ మెమెమోరియల్ స్కూల్ విద్యార్థుల సౌకర్యార్థం మరో గేటు ఏర్పాటు చేయాలన్నారు ఒకే గేటు ఉండటం వల్ల ప్రధాన రోడ్డు కుండా అడ్డదారుల్లో విద్యార్థులు వస్తున్నారన్నారు దీనివల్ల పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద ప్రమాదాలు జరిగే అవకాశం ఉందన్నారు రైల్వే స్టేషన్ రోడ్డులో మరో గేటు ఓపెన్ చేసి రోడ్డు ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు స్కూళ్లు వదిలినప్పుడు సుమారు3000 విద్యార్థులు ఒకసారి రావడం ద్వారా మెయిన్ రోడ్ ట్రాఫిక్ అంతరాయం కలుగుతుందన్నారు దానివల్ల రోడ్డు దాటేటప్పుడు విద్యార్థులకు ప్రమాదాలు జరుగుతున్నాయి కావున రైల్వే స్టేషన్ వైపు ఉన్న పహరి గోడ నందు గతంలో గేటు ఉండేది కావున విద్యార్థులకు ప్రమాదాల నుండి రక్షించేందుకు మునిసిపల్ స్కూల్ నెహ్రూ మెమోరియల్ స్కూల్ రెండవ గేటు నిర్మించాలన్నారు. కోరుతున్నాం. పట్టణ నాయకులు మోహన్ పాల్గొన్నారు.

# ప్రతిభావంతులైన ఖో-ఖో క్రీడాకారులను ఎంపికచేయడం జరుగుతుంది..!

: ఖో- ఖో అసోసియేన్ క్రీడాకారులకు సహాయ సహకారాలు అందిస్తాం
: ఉమ్మడి కర్నూలుజిల్లా ఖో-ఖో అసోసియేషన్ చైర్మెన్ పుల్యాల నాగిరెడ్డి



**పగిడ్యాల, డిశంబరు 9, ప్రభాతవార్త :** ప్రతిభావంతులైన ఖో-ఖో క్రీడాకారులను ఎంపికచేయడం జరుగుతుందనీ, ప్రతిభావంతులైన క్రీడాకారులకు ప్రోత్స హించడానికి సహాయ సహ కారాలు అసోసియేషన్ ద్వారా అందజేస్తామనీ ఉమ్మడి కర్నూలు జిల్లా ఖో-ఖో అసోసియేషన్ చైర్మెన్ పుల్యాల నాగిరెడ్డి అన్నారు. స్థానిక జెడ్పీపాఠశాలలో జూనియర్ ఖో-ఖో బాలురు, బాలికల క్రీడాకారుల ఎంపిక కార్యక్రమానికి కర్నూలు, నంద్యాల జిల్లాలోని ఆయా పాఠశాల లలో చదువుతున్న బాలబాలికలైన ఖో-ఖో క్రీడాకారులు హజరయ్యారు. ముందుగా పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్ఎం మహ్మద్‌రఫీ అధ్యక్షన జరిగిన కార్యక్రమంలో ఉమ్మడి కర్నూలు జిల్లా ఖో-ఖో చైర్మెన్ పుల్యాల నాగిరెడ్డి మాట్లాడుతూ క్రీడాకారుల భవిషత్తును దృష్టిలోవుంచుకుని పనిచేస్తామనీ, ఉపాధ్యాయవృతి గౌరవప్రధమైనదన్నారు. అదే విధంగా వ్యాయామ ఉపాధ్యావృత్తిఅంతే ఉత్తమ మైనదనీ, వారు క్రీడామైదానానికి అటాచ్‌మెంటు ఎక్కువ క్రీడాకారులను తీర్చిదిద్దడం ఆకాంక్షవుంటుం దన్నారు. క్రీడాకారులు ఓడినా నిరూత్సా హంప దరాదనీ, ప్రయత్నం మరువరాదన్నారు. క్రీడాకా రులు ప్రతిభను కనబరిచి రాష్ట్రస్థాయిలో ప్రథమ స్థానంలో నిలుస్తారనీ అశాభావం వ్యక్తంచేశారు. ఎంఈఓలు పి.సుభాన్, మురళీమోహన్‌రెడ్డిలు మాట్లాడుతూ పగిడ్యాల క్రీడామైదానంలో క్రీడా కారులపోటీలు పండుగవాతావరణం తలపిస్తా యనీ, విద్యార్థినీ విద్యార్థులకు క్రీడలతోపాటు చదువుకూడా ముఖ్యమన్నారు. రాష్ట్ర,జాతీయ క్రీడాకారులకు ఉన్నత విద్యను అభ్యషించడానకి అదేవిధంగా రిజర్వేషన్ వల్ల ఉద్యోగాలు పొందే అవకాశంవుందన్నారు. ఖో-ఖో అసోసియేషన్ కార్యదర్శి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభాకర్ మాట్లాడుతూ క్రీడాకారులు ఎందరో ప్రభుత్వం అన్ని శాఖలలో ఉద్యోగాలు సంపాధించారనీ, ముఖ్యంగా వ్యాయామ ఉపాధ్యాయులుగా పని చేస్తున్నారన్నారు. ఎంపికైన క్రీడాకారులకు పగిడ్యా లలో క్యాంపు నిర్వహించి ప్రత్యేకంగాశిక్షణ ఇవ్వడం జరుగుతుందనీ, ఎంఈఓ స్పందించి మండల స్థాయిలో జోనల్ క్రీడాపోటీలు నిర్వహించాలనీ కోరారు. నవ నందిస్కూల్ కరస్పాండెంట్ శ్రీధర్ మాట్లాడుతూ క్రీడాకారులకు శిక్షణ తప్పనిసరి అవసరమన్నారు. సర్పంచ్ శేషన్న మాట్లాడుతూ



పగిడ్యాల క్రీడాకారులకు పుట్టినిల్లుఅనీ, జాతీయ స్థాయిలో ప్రతిభను కనబరిచి బంగారు పతాలు సాధించారనీ వారిని స్ఫూర్తిగా తీసుకుని రాష్ట్ర, జాతీయ క్రీడాకారులుగా రాణించాలన్నారు. ఖో-ఖో బాలికల, బాలుర జూనియర్ క్రీడాపోటీలను ప్రారం భించారు. ఈ కార్యక్రమంలో ఖో-ఖో అసో సియేషన్ జిల్లా అధ్యక్షులు శంకర్, కార్యదర్శి ప్రభాకర్, కోశాధికారి కలిల్ , క్రీడాశ్రీ తోకల పీతాంబరరెడ్డి, సీనియర్ పీడీలు ఆత్మకూరు శంకర్, మురళీనాయక్, చంద్రశేఖర్, వీరన్న, సుదర్శన్‌రావు, రాజారాం, కర్నూలు, నంద్యాల జిల్లాల నుండి వచ్చిన పీడీలు, క్రీడాకారులు క్రీడాభిమానులు పాల్గొన్నారు. రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఖో-ఖో పోటీలలో పాల్గొని ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను అభినందించారు. జిల్లా ప్రధానకార్యదర్శి, రాష్ట్ర ఉపాధ్యక్షులు ప్రభాకర్‌ను పీడీలు దుశ్శాలువాకప్పి పూలమాలువేసి ఘనంగా సన్మానం చేశారు.

# ఆదోని జిల్లా చేస్తేనే అభివృద్ధి సాధ్యం !



**పెద్దకడబూరు డిసెంబర్ 9 ప్రభాతవార్త :** ఆదోని జిల్లా చేస్తేనే పశ్చిమ ప్రాంతం అభివృద్ధి సాధ్యమవుతుందని ఇందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సహకరించి ఆదోనిని జిల్లాగా ప్రకటించాలని టిడిపి రాష్ట్ర రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్ రెడ్డి , కాంగ్రెస్ మండల అధ్యక్షులు ఆనంద్ రాజులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు ప్రత్యేక జిల్లా కోసం ఆదోని కేంద్రంలో స్థానిక కోట్ల విజయభాస్కర్ రెడ్డి విగ్రహం ముందు జేఏసీ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షకు పెద్దకడబూరు నుండి వారు పాల్గొని మద్దతు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదోని ప్రాంతం అన్ని రంగాల్లో వెనుకబడి ఉందని ఒకప్పుడు రెండో బాంబే గా పేరు సంపాదించిన ఆదోని నేడు కరువు ప్రాంతంగా మారిందని వారు గుర్తు చేశారు ఆలూరు ఆదోని మంత్రాలయం ఎమ్మిగనూర్ పత్తికొండ నియోజకవర్గలను కలుపుకొని ఆదోని ప్రత్యేక జిల్లా చేయాలన్నారు బుధవారం జరిగే ఆదోని జిల్లా బందుకు సంపూర్ణ మద్దతు ప్రకటించారు

# విద్యార్థుల భవిష్యత్‌కు ఎస్ఎస్‌సీ తొలి మెట్టు



**మద్దికెర, డిసెంబరు 9, ప్రభాతవార్త;** విద్యార్థుల భవిష్యత్‌కు ఎస్ఎస్‌సీ తొలి మెట్టు అని ప్రముఖ విద్యా ప్రదాత పారా రవికుమార్ పేర్కొన్నారు. ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ ప్రచురించిన ఎస్ఎస్‌సీ మోడల్ స్టడీ మెటీరియల్‌ను ఎంఈఓ రంగస్వామి, హెచ్ఎం ఉమ చేతులమీదుగా మంగళవారం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామానికి చెందిన ప్రముఖ విద్యా ప్రదాత పారా రవికుమార్ రూ.10 వేలు వెచ్చించి యూటీఎఫ్ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్‌ను అందించడం సంతోషంగా ఉందన్నారు. వంద రోజుల ప్రణాళికలో భాగంగా ఈ మెటీరియల్ విద్యార్థులకు ఎంతగానో ఉపయోగ పడుతుందన్నారు. విద్యార్థులు స్టడీ మెటీరియల్‌ను బాగా పున:శ్చరణ చేయాలన్నారు. పదో తరగతి పబ్లిక్ పరీక్షల్లో అధిక మార్కులు సాధించాలని పిలుపునిచ్చారు. యూటీఎఫ్ సీనియర్ నాయకులు ఎం.జి.నాగరాజు, ఎం.విశ్వనాథ్, పాండు, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

# ట్రాఫిక్ చలానాల కేసులు సెటిల్ చేసుకునే అవకాశము



**కర్నూలు, లీగల్, డిసెంబర్ 9, ప్రభాతవార్త :** ట్రాఫిక్ రూల్స్ ను ఉల్లంఘించిన వారిపై ఉన్న పెండింగ్లో ఉన్న ట్రాఫిక్ చలానాలను ఈ నెల 13న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్ లో సెటిల్ చేసుకొని, సదరు జురడిక్షన్లో ఉన్న జాతీయ లోక్ అదాలత్ బెంచ్ లో కాంపౌండ్ చేసుకోగలరని ఉత్తర్వులు జారీ చేశారని జిల్లా న్యాయసేవా సంస్థ కార్యదర్శి లీలా వెంకట శేషాద్రి తెలిపారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ అధ్యక్షులు మరియు జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి. కబర్థి ఆదేశాల మేరకు జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి బి. లీలా వెంకట శేషాద్రి, పోక్సో కోర్టు అదనపు జిల్లా జడ్జి రాజేంద్రప్రసాద్ గారితో కలిసి మంగళవారం స్థానిక మున్సిఫ్ కోర్టుహాల్ కర్నూల్ నందు జుడిషియల్ అధికారులతోనూ మరియు పోలీస్ అధికారులతో జాతీయ లోక్ అదాలతో పై సమీక్ష నిర్వహించారు. ప్రజలందరూ ఈ నెల 13న నిర్వహించే లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. జూనియర్ సివిల్ జడ్జి లు అనిల్ కుమార్, అనూష, అపర్ణ, కర్నూల్ టౌన్ డిఎస్పి బాబు ప్రసాద్, ట్రాఫిక్ సిఐ మన్సురుద్దీన్, ఇన్స్పెక్టర్లు, యస్ ఐ లు, పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

# వైసీపీ పోరుబాట..

**కోడుమూరు, డిసెంబర్ 9, ప్రభాతవార్త :** గత 18 నెలల కూటమి పాలన వ్యతిరేకతపై రాష్ట్ర వ్యాప్తంగా వైసీపీ పార్టీ నిర్వహించిన ప్రజా ఉద్యమ బాట సాగించింది. ఇందులో భాగంగా వైసీపీ సాగించిన కోటి సంతకాల ఉద్యమ కార్యక్రమం విజయవంతం అయ్యింది. ఈ కార్యక్రమ ముగింపు కార్యక్రమాన్ని బుధవారం కోడుమూరు పట్టణంలో వైసీపీ కార్యాలయంలో నియోజకవర్గ స్థాయి ప్రత్యేక సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు మండల వైసీపీ కన్వీనర్ బైటింటి రమేష్ నాయుడు నేడొక ప్రకటనలో తెలిపారు. కోడుమూరు నియోజకవర్గ వైసీపీ సమన్వయకర్త,రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు కోట్ల హర్షవర్ధన్‌రెడ్డి,కోడుమూరు ఇంచార్జు ఆదిమూలపు సతీష్‌లు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి వైసీపీ శ్రేణులు భారీగా తరలి రావాలని పిలుపునిచ్చారు.

# మోటార్ సైకిల్ దొంగ అరెస్ట్



**కర్నూలు హాస్పిటల్, డిసెంబర్ 9, ప్రభాతవార్త :** కర్నూలు ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి పరిధిలో వరుసగా జరుగుతున్న మోటార్ సైకిల్ దొంగతనా లను అరికట్టేందుకు పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు. నవంబర్ 29వ తేదీన గైనిక్ వార్డ్ ముందు పార్క్ చేసి ఉంచిన టీఎస్33ఏ9175 నెంబర్ గల హుండా సీబీ షైన్ మోటార్ సైకిల్ దొంగతనం జరిగిన కేసును విచారిస్తుండగా, 3 టౌన్ పోలీసులు ముద్దాయిని అరెస్టు చేశారు. పోలీస్ వివరాల ప్రకారం పోతుల జాన్ (39), తండ్రి: పోతుల జాకబ్, చంద్రబాబు నగర్, రుద్రంపేట గ్రామానికి చెందిన వ్యక్తి తన మానవడితో పాటు ఆసుపత్రికి వచ్చిన కృష్ణవేణి ఫిర్యాదు మేరకు 3 టౌన్ పోలీస్ స్టేషన్‌లో సి ఆర్ నంబర్.501/2025 యు/. సెక్షన్303(2) బి ఎన్ ఎస్ గా కేసు నమోదు చేశారు. ఈ మధ్యకాలంలో ఆసుపత్రి పరిధిలో పలుసార్లు వాహనాల దొంగతనాలు జరుగుతున్న నేపథ్యంలో, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు కర్నూల్ డి.ఎస్.పి.ఆధ్వర్యంలో ప్రత్యేక పోలీసు బృందాలు ఏర్పాట య్యాయి. దర్యాప్తును వేగవంతం చేసిన పోలీసులు ఈరోజు (డిసెంబర్ 09) మధ్యాహ్నం 1 గంట సమయంలో నంద్యాల చెక్‌పోస్ట్ సమీపంలోని అరుంధతి నగర్ టైల్స్ ఫ్యాక్టరీ వెనుక భాగంలో ముద్దాయిని గుర్తించి అరెస్టు చేశారు. అరెస్టు చేసిన వ్యక్తి వద్ద నుండి దొంగతనానికి సంబంధించిన ఆధారాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మరిన్ని వాహన దొంగతనాలపై కూడా విచారణ కొనసాగుతోంది.

# ఉద్యానశాఖ పథకాలను రైతులు వినియోగించుకోవాలి



**మంత్రాలయం, డిసెంబరు 9, ప్రభాతవార్త;** రాష్ట్ర ప్రభుత్వం రైతులకు అందిస్తున్న ఉద్యా నశాఖ పథకాలను తప్పకుండా వినియోగించు కోవాలని కేబీకే బనవాసి శాస్త్రవేత్త మౌనిక, ఉద్యానశాఖ డివిజన్ అధికారిణి అపర్ణలు అన్నారు. మంగళవారం మండలంలోని సూగూరు గ్రామంలో ఉద్యాన పంటలు సాగుచేసిన రైతులకు ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు మిరప, ఉల్లి తదితర ఉద్యాన పంటలపై మక్కువ చూపాలన్నారు. మిరప, ఉల్లి పంటల్లో ఉన్న తెగుళ్ల నివారణకు తగిన సలహాలు, సూచనలు తెలియజేశారు. పంట మార్పిడి తప్పకుండా చేయాలన్నారు. సీజన్‌లో రెండు, మూడు పంటలను సాగు చేయాలన్నారు. పండ్ల తోటలకు ప్రభుత్వం రాయితీ ఇస్తుందన్నారు. రాయితీని రైతులు వినియోగించుకోవాలన్నారు. రైతులు రసాయనిక ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులను వాడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్గానిక్ అధికారిణి పద్మశ్రీ, ఉప సర్పంచ్ గోపినాథ్, ఇశ్రాయేలు, సాగునీటి సంఘం చైర్మన్ నరసింహులు, పంచాయతీ కార్యదర్శి స్వామినాథం, వీహెచ్ఏ మాద్న, ఆయా గ్రామాల వీఏఏలు, ఎంపీఈఓలు, వీహెచ్ఏలు పాల్గొన్నారు.

# బంద్‌ను విజయవంతం చేద్దాం

– ఆదోని జిల్లా మన హక్కు – జేఏసీ నాయకులు, వాల్మీకి సాయి పిలుపు



**ఆదోనిటౌన్, డిసెంబరు 9, ప్రభాతవార్త;** జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం చేపట్టే ఆదోని బంద్‌ను విజయవంతం చేయాలని, ఆదోని జిల్లా మన హక్కు అని జేఏసీ నాయకులు, వాల్మీకి సాయి పిలుపునిచ్చారు. మంగళవారం ఆదోని జిల్లా సాధనకై దీక్షలో కూర్చొన్న వారికి ఆయన మద్దతు తెలిపారు. వాల్మీకి సాయి మాట్లాడుతూ ఆదోని జిల్లాను సాధించుకునేంతవరకు అందరూ కలిసికట్టుగా ఉద్యమించాలన్నారు. వెనుకబడిన ఆదోని ప్రాంతం జిల్లా అయితే అన్నివర్గాల ప్రజలకు అనుకూలంగా ఉంటుందన్నారు. విద్య, వైద్యం, ఉపాధి లభిస్తుం దన్నారు. కూటమి ప్రభుత్వం ఈ దిశగా ఆదోనిని జిల్లా చేయాలన్నారు. బుధవారం ఆదోని బంద్‌లో ప్రజా సంఘాల నాయకులు, అన్నివర్గాల ప్రజలు, యువత, నిరుద్యోగులు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# సబ్సిడీ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలి



**హొళగుంద, డిసెంబరు 9, ప్రభాతవార్త;** రైతులు సబ్సిడీ వేరుశనగ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలని కేవీకే బనవాసి ప్రధాన శాస్త్రవేత్త రాఘవేంద్ర చౌదరి, ఏడీఏ చెంగల్‌రాయుడు, హొళగుంద ఏఓ ఆనంద్ లోకదళ్ అన్నారు. మంగళవారం మండలంలోని చిన్నహ్యాట, పెద్దహ్యాట, ఎల్లార్తి గ్రామాల రైతులకు సబ్సిడీపై వేరుశనగ విత్తనాలను జాతీయ ఆహార నూనెగింజల పథకం కింద అందజేశారు. వారు మాట్లాడుతూ రైతులు ప్రభుత్వం అందించే సబ్సిడీ వేరుశనగ విత్తనాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎప్పటికప్పుడు వ్యవసాయ అధికారుల సలహాలు, సూచనలు పాటించి అధిక దిగుబడులు సాధించాలన్నారు. రైతులకు ఎల్లప్పుడు గ్రామస్థాయిలో వ్యవసాయ అధికారులు అందుబాటులో ఉంటారని తెలిపారు. రైతులను ప్రోత్స హించేందుకు కొత్త వేరుశనగ వంగడాలను అందిస్తున్నట్లు తెలిపారు. ఏఈఓ విరుపాక్షి, వీఏఏలు తిరుమలేష్, పవన్, రైతులు పాల్గొన్నారు.

# విధ్యార్థులకు నాణ్యమైన ఆహారంను అందించండి

క్రిష్ణగిరి, డిసెంబర్9, ప్రభాతవార్త

విద్యార్థులకు షోషక విలువలతో కూడిన నాణ్యమైన బోజనంను అందించాలని ఎస్సీ వసతి గృహాల డిప్యూటీ డైరెక్టర్ రాధిక అన్నారు. మంగళవారం క్రిష్ణగిరి మండలంలోని కంభాలపా డు,ఎరుకలచెర్వు యస్.సి హాస్టల్‌ను ఆమె పరిశీలించారు. వసతి గృహం వార్డన్ వెంకటేశ్వ ర్లతో విద్యార్థులకు నాణ్యతో కూడిన షోషక విలువలున్న ఆహారాన్ని అందించాలని సూచిం చారు. అలాగే హస్టల్ మౌళిక సదుపాయాలను విద్యార్థులకు కల్పించాలన్నారు. అనంతరం వి ధ్యార్థులను హాస్టల్‌లో అందుచున్న సదుపాయాలను అడిగి తెలుసుకున్నారు. ఏమైన లోటు పాట్లు ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకొని రావాలని వారికి తెలిపారు. పదవ తరగతి విద్యార్థులు విద్యపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. రాబోవు పరీక్షల్లో మంచి మార్కులు సాదించాలని విద్యార్థులకు తెలిపారు.

# రీ సర్వేతో భూ సమస్యల పరిష్కారం





**మంత్రాలయం, డిసెంబరు 9, ప్రభాతవార్త;** ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రీ-సర్వేతో రైతుల భూ సమస్యలను పరిష్కరించుకోవచ్చని మంత్రాలయం తహసీల్దార్ రమాదేవి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని 52-బసాపురం గ్రామంలో రీ సర్వేపై రైతులతో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ 52-బసాపురం మజారా గ్రామమైన దిబ్బనదొడ్డిలో రీ సర్వే జరుగుతున్నందున రైతులు తమ భూముల సమస్యలను మా దృష్టికి తెలియజేయాలన్నారు. మండల, గ్రామ సర్వేయర్‌లు రైతులకు ఇబ్బందులు రాకుండా రీ సర్వే చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ అశోక్, వీఆర్వో మల్లికార్జున, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# సైక్లింగ్ జాతీయ క్రీడాకారినికి ట్రాక్ సైకిల్ పంపిణీ



**ఆత్మకూరు, డిసెంబర్ 9, ప్రభాతవార్త :** ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మంగళవారం పాములపాడు మండలం భానుముక్కల గ్రామానికి చెందిన శ్రీనివాసులు జానాబీల కుమార్తె మోలాబి ఆత్మకూరు ప్రభుత్వ పాఠశాలలో గత సంవత్సరం పదో తరగతి చదువుతూ రాష్ట్రస్థాయి సైక్లింగ్ పోటీలలో విజయం సాధించి జాతీయ స్థాయిలో గత సంవత్సరం ఝార్ఖండ్ లో జరిగిన జాతీయ స్థాయి సైక్లింగ్ రేస్ పోటీలలో పాల్గొన్నారు ఈ సంవత్సరం ఆత్మకూరు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం అభ్యసిస్తూ అండర్ 17 విభాగంలో 2026 జనవరి 9న జరిగే జాతీయ సైక్లింగ్ పోటీలలో మోలాబి పాల్గొననున్నారు అందు నిమిత్తం ప్రాక్టీస్ కొరకు 35000 రూపాయల విలువగల ట్రాక్ సైకిల్ ను హైదరాబాద్ ప్రముఖ పారిశ్రామికవేత్త ఏవి నారాయణరెడ్డి మోలాభికి ట్రాక్ సైకిల్ ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏవి నారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలోనూ ప్రతిభ ఉంటుంది దాన్ని వెలికి తీయాలి లక్ష్యంతో ముందుకు సాగాలి గ్రామీణ ప్రాంతంలో చదివే విద్యార్థులు జాతీయ, అంతర్జాతీయ స్థాయికి వెళ్లేందుకు నా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందన్నారు మంచి మార్కులు సాధించి కాలేజీ ఫస్ట్ వచ్చిన వారికి లక్ష రూపాయలు ప్రజెంటేషన్ ఇస్తానన్నారు అంతేకాక స్కూల్ ఫర్నిచర్ కూడా లక్ష రూపాయలు ఇవ్వడం జరుగుతుందన్నారు ఉత్తమ విద్యను అందించేందుకు అధ్యాపకుల కృషి చేయాలి మంచి ఉన్నత స్థాయికి ఎదిగేందుకు విద్యార్థుల లక్ష్యం తో చదవాలని అన్నారు ఫీజు కట్టేందుకు ఆర్థిక స్తోమత లేని విద్యార్థులకు కూడా కాలేజీ ఫీజు చెల్లించేందుకు నారాయణరెడ్డి ముందుకు వచ్చారు చదువుకునేందుకు ఆర్థికం సమస్య కాకూడదని అన్నారు ఫీజులు కట్టలేని వారి విద్యార్థుల కు నేను చెల్లిస్తానని ప్రిన్సిపల్ కు తెలియజేశారు ప్రతి విద్యార్థి చదువుతోనే దేశాభివృద్ధి జరుగుతుందని ప్రతి ఒక్కరు చదువులో రాణించాలన్నారు వాటితో పాటు క్రీడల్లో రాణించాలని అన్నారు అనంతరం కాలేజ్ ప్రిన్సిపాల్ సుంకన్న అధ్యాపకులు శష డాక్టర్ రఫీకు ఏబీఎన్ రెడ్డిని సన్మానించారు వెంగయ్య స్వీట్ సాల్ అధినేత వెంకటేశ్వర్లు మోలాభి ప్రాక్టీస్ కొరకు పదివేలు రూపాయలను ప్రోత్సాహ సహకారాన్ని అందజేశారు వెంకటేశ్వర్లు కళాశాల ప్రిన్సిపల్ అధ్యాపకులు సన్మానించారు కార్యక్రమంలో మోలాబి తల్లి జానాభి మోలాబి ఏవిఎన్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు కళాశాల తరపునుండి మీ సహకారం ఎల్లప్పుడూ ఉండాలని ప్రిన్సిపల్ కృతజ్ఞతలు తెలిపారు.

# పిల్లల కోసమే స్నేహపూర్వక పథకం



**కర్నూలు లీగల్, డిసెంబర్ 9, ప్రభాతవార్త :** పిల్లలకోసం – పిల్లల స్నేహపూర్వక పథం 2024"అనేది పిల్లలకు ముఖ్యంగా వికలాంగుల పిల్లలకు న్యాయపరమైన సేవలు, హక్కులు, న్యాయ నిపుణల సహాయాన్ని పొందేలా ఏర్పాటు చేసిన పథకం అని జిల్లా ప్రధాన న్యాయమూర్తి జి.కబర్థి అన్నారు. ఏపీ న్యాయ సేవాధికార సంస్థ, కర్నూలు జిల్లా న్యాయ సేవాధికార సూచనల మేరకు కార్యదర్శి బి.లీలా వెంకట శేశాద్రి, ఎడ్యుకేషన్, హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్, ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్, పంచాయతీరాజ్, లేబర్, ఆరోగ్య శాఖ, వెల్ఫేర్ ఆఫ్ డిఫరెంట్ ఏబుల్ ట్రాంజెండర్ అండ్ సీనియర్ సిటిజన్ వారి సమన్వయంతో నగరంలోని ఓల్డ్ కంట్రోల్ రూమ్ వద్ద దామోదర సంజీవయ్య స్మారక మున్సిపల్ కార్పోరేషన్ హై స్కూల్ లో"పిల్లల స్నేహపూర్వక పథకం 2024"పై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా జిల్లా జడ్జి జి. కమర్థి హాజరయ్యారు. ఈ పథకం ద్వారా పిల్లల కోసం ప్రత్యేక న్యాయ సేవలు స్నేహపూర్వక వ్యవస్థను ప్రోత్సహించడం జరుగుతుందని తెలిపారు. పిల్లలు ముఖ్యంగా బలహీన వర్గాల పిల్లలకు ఉచిత న్యాయ సేవలు అందించడం ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం అని తెలిపారు. అనంతరం కార్యదర్శి బి.లీల వెంకట శేషాద్రి మాట్లాడుతూ లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100, పిల్లల హెల్ప్ లైన్ నెంబర్ 1098 గురించి వివరించారు. వైద్య ఆరోగ్యశాఖ వారు ఏర్పాటుచేసిన స్టాల్ నందు పిల్లలందరికీ ఉచిత వైద్య పరీక్షలు జరిపి వారికి తగిన మందులు అందిస్తారని తెలిపారు. డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శారద గారు పిల్లలకు గుడ్ టచ్ బ్యాడ్ టచ్ లపై అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్ భాస్కర్, జిల్లా విద్యాధికారి శామ్యూల్ పాల్, డిప్యూటీ కమిషనర్ ఆఫ్ లేబర్ వెంకటేశ్వర్లు, అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ లేబర్ సాంబశివ రావు, డిస్టిక్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ శారద, గవర్నమెంట్ అబ్జర్వేషన్ హోం సూపరింటెండెంట్ హుస్సేన్ భాష, లీగల్ సర్వీసెస్ మెంబర్ డాక్టర్ రాయపాటి శ్రీనివాసులు, దామోదరం సంజీవయ్య మున్సిపల్ హై స్కూల్ హెడ్మాస్టర్ విజయనిర్మల, డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం మున్సిపల్ హై స్కూల్ హెడ్మాస్టర్ హుస్సేన్, ప్రభుత్వ అధికారులు, ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు, ఎన్జీవో మోనిక, పారా లీగల్ వాలంటీర్లు సుధారాణి, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# అంగన్‌వాడీలకు వేతనాలు పెంచాలి



**ఆదోనిలీగల్, డిసెంబరు 9, ప్రభాతవార్త;** అంగన్‌వాడీలకు నెలకు రూ.26 వేలు వేతనం పెంచాలని ఈనెల 12వ తేదీన కలెక్టరేట్ ముట్టడిస్తున్నట్లు అంగన్‌వాడీ జిల్లా గౌరవాధ్యక్షురాలు పి.నిర్మల, ప్రధాన కార్యదర్శి కె.వెంకటమ్మ, సీఐటీయూ అధ్యక్ష కార్యదర్శులు గోపాల్, తిప్పన్న, రామాంజినేయులు, వీరారెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక కార్యాలయంలో కలెక్టరేట్ ముట్టడి కరపత్రాలను వారు విడుదల చేశారు. వారు మాట్లాడుతూ గత ఎన్నికల సమయంలో అంగన్‌వాడీలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమయ్యిందన్నారు. అంగన్‌వాడీలు చాలీచాలని వేతనాలతో నెట్టుకొస్తున్నారన్నారు. కనీసం వేతనం రూ.26 వేలు అందించాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. 12న చేపట్టే కలెక్టరేట్ ముట్టడిలో అందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. అంగన్‌వాడీ కార్యకర్తలు, సంఘం నాయకురాళ్లు సరోజ, పద్మ, గీత, సోమక్క, రేణుక, లక్ష్మీదేవి, కరుణ, లలిత దితరులు పాల్గొన్నారు.

# ఆదోని బందుకు మద్దతు ఇవ్వాలి



**ఆదోని క్రైమ్, డిసెంబరు 9, ప్రభాతవార్త;** ఆదోని జిల్లా సాధన కోసం జేఏసీ ఆధ్వర్యంలో బుధవారం తలపెట్టిన బంద్‌కు అన్ని వర్గాల ప్రజల సహకారం అవసరమని ఉద్యమంలో భాగస్వామ్యం కావాలని జేఏసీ నాయకులు కోరారు మంగళవారం టిడిపి సీనియర్ నాయకులు ఉమాపతి నాయుడు ను జేఏసీ నాయకులు రఘురామయ్య, అశోక్ నంద రెడ్డి ,కోదండ, కృష్ణమూర్తి కలిసి చర్చించారు కార్మిక సంఘాల నాయకులను ఉపాధ్యాయ సంఘాలను ఉద్యోగ సంఘాల నాయకులను కలిసి సంప్రదిస్తున్నామన్నారు. సంపూర్ణ బందుకు తెలుగుదేశం పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తున్నట్లు ఉమాపతి నాయుడు స్పష్టం చేశారు బందుకు సంబంధించిన కరపత్రాన్ని అందించారుఆదోని జిల్లా సాధన ఆకాంక్షకు తెలుగుదేశం పార్టీ ఎప్పుడూ కట్టుబడి ఉంటుందన్నారు. మానాయకులు శ్రీ మీనాక్షి నాయుడు గారి ఆదేశాల మేరకు, రేపు జరగబోయే ఆదోని బంద్‌కు మా పార్టీ తరపున సంపూర్ణ మద్దతు ఇస్తున్నామన్నారు. నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఈ బంద్‌ను విజయవంతం చేస్తారు" అని హామీ ఇచ్చారు హౌసింగ్ డైరెక్టర్ ఆరెకల రామకృష్ణ నాయకులు శంకర్ రామస్వామి రంగస్వామి నాయుడు గోపాల్ అయ్యన్న మధుర వీరేష్ తదితరులున్నారు

# సీఎం సహాయ నిధి పేదలకు వరం

– మంత్రాలయం టీడీపీ మండలాధ్యక్షులు పన్నాగ వెంకటేష్‌స్వామి



**మంత్రాలయం, డిసెంబరు 9, ప్రభాతవార్త;** ముఖ్యమంత్రి సహాయ నిధి నిరుపేదలకు వరమని మంత్రాలయం టీడీపీ మండలాధ్యక్షులు పన్నాగ వెంకటేష్‌స్వామి అన్నారు. టీడీపీ జిల్లా అధ్యక్షులు పాలకుర్తి తిక్కారెడ్డి ఆదేశాల మేరకు మంగళవారం మండలకేంద్రమైన మంత్రాలయంలోని ప్రైవేట్ వసతి గృహంలో రచ్చుమర్రి గ్రామానికి పింజారి చిన్న ఉసేనికి మంజూరైన సీఎం సహాయ నిధి చెక్కును లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదలకు సీఎం సహాయ నిధి వరంలాంటిదన్నారు. పేదల సంక్షేమమే ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు లక్ష్యమన్నారు. అనంతరం టీడీపీ మండలాధ్యక్షులు పన్నాగ వెంకటేష్‌స్వామికి చిన్న ఉసేని పూలమాలలు వేసి సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకుఉలు చిన్న సుంకప్ప, ఏబు, వట్టెప్ప, నరసింహా, సున్నం రఘు, విద్యాకమిటీ చైర్మన్ సున్నం గురురాజ్, రామయ్య, గోవిందు, వన్నూరు తదితరులు పాల్గొన్నారు.

# ఓటర్ల నమోదులో తప్పులు దొర్లకుండ నమోదు చెయ్యాలి

**క్రిష్ణగిరి, డిసెంబర్9, ప్రభాతవార్త :** ఓటర్ల నమోదు ప్రక్రియలో తప్పులు దొర్లకుండ నమోదు చెయ్యాలని పత్తికొండ భరత్‌నాయక్ బి.యల్.ఓల సమావేశంలో అన్నారు. మంగళవారంరోజుమండల కేంద్రంలోని గ్రామ సచివాలయంలో బి.యల్.ఓల సమావేశం నిర్వహించారు. ఓటర్ల నమోదు ప్రక్రియను వేగవంతం చెయ్యాలని సూచించారు. నమోదు ప్రక్రియలో వెనుక బడ్డ అధికారు లను కారణాలు అడిగి తెలుసుకున్నారు. వివిధ రకాల సాకులు చూపించి పనిలో అలసత్వం వహిస్తే వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎన్నికల నియమావళిని అనుసరించి నమోదు ప్రక్రియలో ఖచ్చి తత్వం ఉండాలన్నారు. నిర్ణయించిన గడువులోపల పూర్తిచేయాలని సూచించారు. మండల యం.పి. డి.ఓ మెహన్‌కుమార్, ఇన్‌ఛార్జ్ తహసీల్దార్ రాజేశు రెవెన్యూ, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# టి.డి.పితోనే గ్రామాల అబివృద్ధి

క్రిష్ణగిరి, డిసెంబర్9, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టితోనే గ్రామాల అభివృద్ధి సాధ్యమని పత్తికొండ మార్కెట్‌యార్డు ఛైర్మన్ ,యస్.కె నబిసాహెబ్, మండల టి.డి.పి అధ్యక్షుడు దామోదర్ నాయుడు, కటారుకొండ సీనియర్ టి.డి.పి నాయకులు కటారుకొండ మర్రిశ్రీరా ములు, తెలుగుయువత మండల కన్వీనర్ బోయబొంతిరాళ్ల రఫీసాహెబ్, ప్రధాన కార్యదర్శి గురుస్వామి అన్నారు. మల్యాల స్టేషన్‌నుండి తెగదొడ్డి క్రాస్ రోడ్డు వరకు 8.23 కోట్లతో బి.టిరోడ్లు, బ్రిడ్జిలు మంజూరు చేయడం జరిగిందన్నారు. పత్తికొండ ఎమ్మెల్యే శ్యాంకుమార్ ఎ న్నికలప్పుడు ఈ రోడ్లను చూసి చలించిపోయి గత కొన్ని సంవత్సరాలు రోడ్డు శిధిలావస్థ లో ఉంటే అమరావతిలో రోడ్డు భవనాల శాఖ మంత్రిదృష్టికితీసుకొని వెళ్లి సాక్షన్ చేయించ డం జరిగిందని మండల నాయకులు తెలిపారు. అలాగే అలాగే బోయబొంతిరాళ్ల గ్రామం నుండి తుగ్గలి మండలం బొందిమడుగుల గ్రామం వరకు 1కోటి32 లక్షలతో బి.టి రోడ్డు సాక్షన్ చేయించడం జరిగిందన్నారు. అలాగే గ్రామాల్లో సి.సి రోడ్లు వేయించి గ్రామాల మౌళిక సదుపాయాలకు ఎమ్మెల్యే పెద్దపీట వేశాడన్నారు. గ్రామాలకు రోడ్లుసాక్షన్ చేయించునందుకు కటారుకొండ సర్పంచు లెనిన్‌బాబు, బోయబొంతిరాళ్ల సర్పంచు రవిమోహన్ ఎమ్మెల్యేకు అభి నందనలు తెలియజేశారు.

# పంటల అవశేషాలను పొలంలో కాల్చవద్దు



**గోనెగండ్ల, డిశంబరు, 9, ప్రభాతవార్త :** సాగు చేసే పొలాలలో తాము పండించిన పంటల ఆవశేషాలను కాల్చరాదని వాటిని పొలంలో కలియదున్నాలని ఏడీఏ మహమ్మద్ ఖాద్రి, ఏవో హేమలత రైతులకు సూచించారు. మంగళవారం మండల పరిధిలోని తిప్పనూరు గ్రామంలో పొలం పిలుస్తోంది కార్య క్రమం నిర్వహించారు. ఈసందర్భంగా రైతులు సాగు చేసుకున్న పలు పంటలను వారు పరిశీలించారు. అనంతరం రైతులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పండించిన పంటలను పొలంలో కాల్చడం వల్ల వాతావరణం లోకి కార్బన్ డైఆక్సయిడ్, మీథేన్, నైట్రెట్ ఆక్సియిడ్ కలసి వాతవరణ కాలుష్యం పెరిగి వేడి పెరుగుతుందన్నారు. మొక్కజొన్న పంటలో జింక్‌లోపం కనిపిస్తుందని కావున ప్రతి మూడు పంటలు సాగు అనంతరం ఎకరంకు 20కేజిల జింక్‌సల్ఫేట్‌ను పొలంలో చల్లుకోవాలన్నారు. కత్తెర పురుగు నివారణకు ఎమామెక్టిన్ బెంజోయేట్ 0.3మిల్లీ గ్రాములును ఒక లీటర్ నీటిలో కలుపుకొని పిచికారి చేయాలన్నారు. వేరుశనగకు తిక్క ఆకుపచ్చ తెగులుకు హేక్సాకోనాజోల్ 2మిల్లీ లీటర్లును ఒక లీటర్ నీటిలో కలిపి పిచికారి చేయాలన్నారు. అలాగే పలు పంటల రోగాలకు మందులను సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ సిబ్బంది పులిరాజు, ఆరుణ, తస్లీమా, గ్రామ రైతులు పాల్గొన్నారు.

# గ్రామంలో అభివృద్ధి కోసం ప్రణాళికలకు తీర్మానం

హొళగుంద, డిసెంబరు 9, ప్రభాతవార్త;

గ్రామాభివృద్ధి కోసం ప్రణాళికలు చేసి వాటిని తీర్మానంతో ఆమోదపరచడం కోసం మంగళవారం సర్పంచ్ చలవాది రంగమ్మ అధ్యక్షతన పంచాయతీ కార్యదర్శి రాజశేఖర్‌గౌడ్ సాధారణ సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన పలు అభివృద్ధి ప్రణాళికలకు తీర్మానాలను వార్డు మెంబర్లతో కలిసి చర్చించినట్లు తెలిపారు. ఇందులో భాగంగా గ్రామంలోని నీలకంఠేశ్వరస్వామి ఆలయం నుంచి పెద్ద మసీదు వరకు సీసీ రోడ్డు, ముదేగౌడ మఠం వద్ద నీటి ట్యాంకు ఏర్పాటు, 6వ వార్డులో ఇరువైపులా డ్రైనేజీ ఏర్పాటుతో పాటు సీసీ రోడ్డు, స్వర్ణ పంచాయతీ ద్వారా పన్నుల వసూలు తదితర అంశాలపై వార్డు మెంబర్లు రవికాంత్, బి.మహబూబ్‌బాషా, బకాడి శంకరి, మల్లయ్య తదితర వార్డు మెంబర్లు చర్చించి తీర్మానానికి ఆమోదం తెలిపారు. అనంతరం పంచాయతీ కారయదర్శి రాజశేఖర్‌గౌడ్‌కు పదోన్నతి వచ్చి గ్రేడ్-3 కార్యదర్శిగా బదిలీపై వెళ్తుండడంతో ఆయనకు పంచాయతీ సిబ్బంది, వార్డు మెంబర్లు కలిసి సన్మానించారు. రాజశేఖర్‌గౌడ్ పంచాయతీ కార్యదర్శిగా ఉన్న సమయంలో చేసిన అభివృద్ధి, కృషిని గుర్తు చేశారు. తిరిగి రాజశేఖర్‌గౌడ్ హొళగుందలోనే పనిచేసేలా ఉన్నతాధికారులను కలిసి విన్నవిస్తామన్నారు.




IN THE COURT OF THE HON'BLE V ADDL. DISTRICT JUDGE; R.R.DISTRICT AT: L.B.NAGAR
I.A No. 218 OF 2017 IN O.S.No. 81 of 2015

Between:
M/s Vijay Neha Polymers (P) Ltd ...Petitioner/Plaintiff
And
M/s. Nalla Malla Polythene Bags (P) Ltd ...Respondents/Defendants

To
1) **M/s. Nalla Malla Polythene Bags Pvt Ltd.,** Represented by its Managing Director and authorized Signatory, Mr. B. Gopal Reddy S/o: B. Venkat Reddy, Situated at 9-17-200, Kurnool District.
2) **B. Gopal Reddy S/o: B. Venkat Reddy,** R/o: 2-5-75/1, Satram Street, Allagadda, Kurnool District.

Please take notice that the Petitioner herein has filed the petition to set aside the Order, dt. 30-01-2017 passed by Hon'ble V Addl District Judge, R.R District. That the above case is posted on dt: 29-12-2025 at 10:30 a.m. and you are required to appear before Hon'ble V Addl District Judge, R.R District on dt: 29-12-2025 at 10:30 a.m. Else, appropriate steps would be taken against you by the Hon'ble Court.

Hence This Notice.
(BY THE ORDER OF THE HON'BLE COURT)
Sd/-Rahul Dev.S,
Attorney-At-Law 1-2-217/16/2/A, Street No.12, Domaluguda, Hyderabad- 29
Ph: 9948440556.

# విద్యుత్ సమస్యపై.. రైతుల ఆగ్రహం





**: కర్నూలు గుంటూరు జాతీయ.. రహదారిపై నిరసన**

**: రైతుల ఆగ్రహంతో భారీ ట్రాఫిక్ జామ్**

**ఆత్మకూరు డిసెంబర్ 9 ప్రభాతవార్త :**

మండల పరిధిలోని కరివేన గ్రామంలో విద్యుత్ సరఫరా సమస్యలు తీవ్రరూపం దాల్చాయి. రైతులకు విద్యుత్‌ను సమయానికి ఇవ్వకపోవడంతో పాటు తరచూ నిలిపివేయడం రైతులను, గ్రామస్తులను తీవ్రస్థాయిలో ఆందోళనకు గురిచేసింది. నేషనల్ హైవే ఎన్‌హెచ్ 340డి పై మంగళవారం గ్రామస్తులు రైతులతో కలిసి నేషనల్ హైవే రోడ్డుపై బైఠాయిస్తూ వాహనాలను నిలిపివేసి నిరసన తెలిపారు. నేషనల్ హైవేపై బైఠాయించడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. రైతులు మాట్లాడుతూ విద్యుత్ సమస్యల గురించి తెలుసుకునేందుకు ఎప్పుడైనా కార్యాలయానికి వెళితే సిబ్బంది అందుబాటులో లేకపోవడం సమస్యను ఎవరూ పట్టించుకోకపోవడం తమకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటల సాగుకు విద్యుత్ కీలకమైందని ఇలా అనిశ్చితంగా విద్యుత్ నిలిపివేయడం వల్ల నష్టాలు ఎదురవు తున్నాయని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల ఆకస్మిక నిరసనతో హైవేపై వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది. విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, గ్రామంలో సిబ్బంది అందుబాటును నిర్ధారించాలని రైతులు డిమాండ్ చేస్తూ నిరసన తెలుపుతున్న విషయాన్ని ఆత్మకూరు అర్బన్ సీఐ రాము వెంటనే అక్కడికి చేరుకొని విద్యుత్ శాఖ అధికారులతో సీఐ తమ చరవాణి ద్వారా రైతుల ముందు మాట్లాడడంతో సమస్య సర్దుమనిగింది గ్రామ రైతులు విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో నిరసన చేపట్టడం దాదాపు గంటసేపు భారీ ట్రాఫిక్ జామ్ తో విద్యార్థినీలు విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగులు రోడ్డుపైనే సమయం కోసం ఎదురుచూస్తూ అక్కడే నిలిచిపోయారు సిఐ రాము జోక్యంతో వెంటనే ట్రాఫిక్ జామ్ నియంత్రణ చేసి ఉద్యోగులకు విద్యార్థులకు రైతులకు ఊరట కల్పించారు ఏవైనా సమస్యలు ఉంటే రైతులు ప్రజలు ఆ సంబంధించిన కార్యాలయాల వద్ద అధికారులకు వినతి పత్రం అందించే విధంగా ప్రజలు ముందుండాలని సిఐ రాము తెలిపారు

# ప్రసూతి మరణాలు.. తగ్గించాలి : కలెక్టర్ డా.ఏ.సిరి

**: గర్భిణీ స్త్రీలకు యాంటీ -నేటల్ కేర్ సేవలు అందించాలి**

**కర్నూలు, డిసెంబర్ 09, ప్రభాతవార్త :**



జిల్లాలో ప్రసూతి మరణాలను పూర్తిగా తగ్గించే దిశగా సమగ్ర చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఏ.సిరి వైద్యాధికారులకు స్పష్టంగా ఆదేశించారు. మంగళవారం ఉదయం కలెక్టర్ ఛాంబర్‌లో వైద్య శాఖ కీ పెర్ఫార్మెన్స్ ఇండి కేటర్స్ అమలు పురోగతిపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు. కీలక సూచికల అమలులో వంద శాతం ఫలితాలు సాధించడం అత్యవసరమని కలెక్టర్ సూచించారు. గర్భిణీ స్త్రీలకు యాంటీ-నేటల్ కేర్ సేవలు నిర్బంధంగా అందే విధంగా చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులను ఆదేశించారు. ప్రతి గర్భిణీ స్త్రీను పూర్తిగా రిజిస్టర్ చేసి, నిర్ణీత షెడ్యూల్ ప్రకారం ఆరోగ్య పరీక్షలు, రక్తపరీక్షలు, హీమోగ్లోబిన్ స్థాయి, రక్తపోటు, బరువు, టీకాలు, పోషకాహార సేవలు సకాలంలో అందించాలన్నారు. శిశు మరణాల శాతాన్ని కూడా గణనీయంగా తగ్గించే దిశగా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అంటువ్యాధుల కారణంగా జరిగే మరణాలను తగ్గించేందుకు వెంటనే వైద్య సేవలు అందించే విధంగా డిఎంహెచ్ఓ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. విలేజ్ హెల్త్ వెల్నెస్ సెంటర్లలో విద్యుత్, నీటి సదుపాయాలు నిరంతరం అందుబాటులో ఉండేలా ఏపీ ఎస్పీడిసిఎల్, డిపిఓలను కలెక్టర్ ఆదేశించారు. ఎలక్ట్రానిక్ హెల్త్ రికార్డ్ నమోదులో పురోగతి తీసుకురావాలని డిసిహెచ్ఎస్‌కు సూచించారు. అదేవిధంగా ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ ద్వారా 100 శాతం అటెండెన్స్ నమోదు కావాలని కలెక్టర్ స్పష్టం చేశారు. సమావేశంలో సిపిఓ భారతి, డిఎంహెచ్ఓ డా.భాస్కర్ రాజు, డిసిహెచ్ఎస్ డా.జఫ్రుల్లా, ప్రభుత్వ సర్వజన వైద్యశాల అడ్మినిస్ట్రేషన్ అధికారి సింధు సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్‌స్టేషన్‌ను తనిఖీ చేసిన.. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్



**మంత్రాలయం, డిసెంబరు 9, ప్రభాతవార్త;**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మంత్రాలయంలోని పోలీస్‌స్టేషన్‌ను జిల్లా ఎస్పీ విక్రాంత్‌పాటిల్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. పోలీస్‌స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. పెండింగ్ కేసుల వివరాలను ఆరా తీశారు. ఎన్ని కేసులు పెండింగ్‌లో ఉన్నాయి, ఎన్ని కేసులు పరిష్కరించారు తదితర వివరాలను డీఎస్పీ భార్గవిని అడిగి తెలుసున్నారు. మంత్రాలయం పుణ్యక్షేత్రం అయినందున శాంతిభద్రతలపై నిఘా ఉంచాలన్నారు. మద్యం, మట్కా, గంజాయి తదితర అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతామన్నారు. పోలీసులు విధులను సక్రమంగా నిర్వర్తించాలన్నారు. వీరి వెంట సీఐ రామాంజులు, ఎస్ఐ శివాంజిల్, పోలీసు సిబ్బంది ఉన్నారు.

# వెల్దుర్తి మహాత్మాజ్యోతిబాపూలే పాఠశాలలో ఏసీబీ తనిఖీలు

**వెల్దుర్తి, డిసెంబర్ 9,ప్రభాతవార్త :**

వెల్దుర్తి పట్టణ సమీపంలోని రామళ్లకోట రహదారిలో ఉన్న మహాత్మాజ్యోతిబాపూలే బాలికల పాఠశాలలో మంగళవారం రాత్రి ఏసీబీ అధికారులు తనిఖీలు చేశారు. ప్రిన్సిపాల్ కారులో వంటకు వాడే నూనె తీసుకెళ్తున్నారని సమాచారంతో ఏసీబీ అధికారులు ఆమె కారులో తనిఖీలు చేయగా నూనె పెట్టెలు ఉన్నట్లు తెలిసింది. అనంతరం ఆమెను పాఠశాలకు వెల్దుర్తి మహిళ కానిస్టేబుల్ ను పిలిపించి విచారించినట్లు సమాచారం. పాఠశాలలో స్టోర్ రూమ్ లో సరుకులు తనిఖీ చేసి నాణ్యత పరిశీలించారు. ఈ తనిఖీ సమయంలో అక్కడ ఉన్న అధికారులను అడుగగా వారు ఎలాంటి సమాచారం ఇవ్వలేదు. మీకు మా ఉన్నత అధికారులు తెలుపుతారని చెప్పారు

# కోడుమూరులో టీడీపీకి భారీ షాక్



**సి బెలగల్ డిసెంబర్ 9,ప్రభాతవార్త :**

సి.బెళగల్లో 150 కుటుంబాలు వైయస్ఆర్‌సీపీలో చేరిక కోడుమూరు నియోజకవర్గంలో తెలుగు దేశం పార్టీకి పెద్ద ఎదురుదెబ్బ తగిలింది. సి బెలగల్ మండలంలోని కంపాడు గ్రామానికి చెందిన టిడిపి కార్యకర్తలు, అభిమానులు, పెద్దలు, యువతతో కలిసి మొత్తం 150 కుటుంబాలు ఈ రోజు వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీలో చేరాయి. వైయస్ఆర్‌సీపీ రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ కౌన్సిల్ సభ్యులు, కుడా మాజీ చైర్మన్, కోడుమూరు నియోజకవర్గ సమన్వయకర్త కోట్ల హర్షవర్ధన్ రెడ్డి , కోడుమూరు నియోజకవర్గ ఇంచార్జి డాక్టర్ ఆదిమూలపు సతీష్ కొత్తగా చేరిన కార్యకర్తలకు పార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. కోడుమూరు ప్రాంతంలో ప్రజలు టీడీపీపై విసుగు చెందారని, అభివృద్ధి, సంక్షేమం ఆగిపోయిందన్నారు. ప్రజల పక్షాన నిలిచిన వైయస్ఆర్‌సీపీ వైపు అన్ని వర్గాల ప్రజలు ఆకర్షితులు అవుతున్నారని అన్నారు. వైయస్ జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలు, సామాజిక న్యాయం ప్రజల్లో విశ్వాసాన్ని పెంచినట్లు తెలిపారు. పార్టీలో చేరిన ప్రజలు మాట్లాడుతూ.. టిడిపి ప్రభుత్వం పేదలను పట్టించుకోవడం లేదన్నారు, గ్రామాభివృద్ధి పూర్తిగా నిలిచిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. వైయస్ఆర్‌సీపీ పార్టీ ప్రజల కోసం నేలమీద పనిచేస్తుందని నమ్మకంతో ఆ పార్టీలో చేరినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సోమశేఖర్ రెడ్డి, జిల్లా బూత్ కమిటీ కార్యదర్శి తులసి రెడ్డి , నాయకులు కార్యకర్తలు తదిరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**దేవనకొండ డిసెంబర్ 9 ప్రభాతవార్త :**

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని గద్దెరాళ్ల ముఖద్వారం దగ్గర మంగళవారం చోటుచేసుకుంది. వివరాలు మేరకు ఇలా ఉన్నాయి మండలంలోని నెల్లిబండ గ్రామానికి చెందిన నరేంద్ర గౌడ్ కుమారుడు జగన్ 16 సంవత్సరాలు అనే వ్యక్తి సొంత పని నిమిత్తం తనకున్న బైక్పై దేవనకొండకు వచ్చి పని ముగించుకొని తిరిగి స్వగ్రామానికి వెళుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో తీవ్ర గాయాలై అక్కడికక్కడే అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ మేరకు దేవనకొండ పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తామని తెలిపారు.



# తులశిరెడ్డిని వరించిన జిల్లా పార్టి అధ్యక్ష పదవి

**: పార్టి అభ్యున్నతి నిరంతరం శ్రమ**

**: అనతికాలంలోనే జిల్లా అధ్యక్షస్థాయికి**

**నంద్యాల, డిశంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి :**



కు తులశిరెడ్డి అంటే నంద్యాల లో ఎంతో బిజీ బిజీగా ఉండే ప్రముఖ న్యాయవాది అలాంటి వ్యక్తి అవృత్తికి న్యాయం చేస్తునే తన వద్దకు వెళ్లి పేద మద్యతరగతి జనానికి లేదు కాదు, రేపు, మాపు అనే పదము అయన నోట రాకుండా నిత్యము ప్రజలకు సేవ చేస్తునే రాజకీయాల్లో కూడా ప్రముఖ్యంగా పాల్గొనడము, గత సాదారణ ఎన్నికల్లో మంత్రి ఫరూక్ విజయానికి అలుపు లేకుండా శ్రమించి విజయారికి దోహము చేసిన వ్యకితన తులశిరెడ్డి అలాంటి వ్యక్తి సేవలను జాతీయ అధ్యక్షలు సియం నారాచంద్రబాబునాయుడు జిల్లా అధ్యక్షునిగా ఎంపిక చేశారు. నంద్యాల మండలంలోని కొత్తపల్లె గ్రామానికి చెందిన లాయరు తులశిరెడ్డి ఏ పార్టిలో ఉన్నా అపార్టికి విజయం తప్పదనే నానానూడి ఉంది. అందుకు 2024 కంటే ముందు వేరొక పార్టి ఉన్న అయన అక్కడి విబేదాలువచ్చిన అలాగేతెలుగు దేశం పార్టి మీమ ఉన్న నమ్మకముతో నారాలోకేష్ పాదయాత్రలో బాగంగా లోకేష్ సమక్షంలో పార్టితీర్థము పుచ్చుకున్నారు. నాటిని నిత్యము పార్టి పురోగతికి శ్రమిస్తున్నారు,గత ఎన్నికల్లో ఫరూక్ గెలిపించి చూపిస్తామని శపధము చేసి మీరీ విజయానికి దోహదపడ్డారు. అనంతరము పార్టి గుర్తి అయనకు పదవి అప్పగించింది. నాటి నుండి నంద్యాలలో పార్టిలో పార్టి మరింత బలపడింది. సమయంలో జిల్లా అధ్యక్ష స్థానముపై తర్జన భర్జన పడ్డారు. ఈ పదవి కోసం నంద్యాల నుండి ఇద్దరు ముగ్గురు అశించారు. అయితే పార్టి మాజీ యంయల్ఓ భూమా బ్రహ్మానందరెడ్డికి అఫరు ఇచ్చిన కూడా అయన తనకు వద్దని చెప్పిటన్లు సమాచారము అయితేపార్టి పదవి భూమాకుటుంబానికి ఇవ్వాలని భూమా వారసుడు కోరినట్లుసమాచరాము అలాగే మరో యువనాయకడు కూడా అశించారు కాని రాబోవు పంచాయితీ, మండల పరిషత్,మున్సుపాల్టి, ఎన్నికల దృశ్య పార్టి అన్ని విదాల అలోచిందని తెలుస్తోంది. దీనికి తోడు ముఖ్యంగా రాష్ట్రరోడ్డు భవనాలు, పెట్టుబడులు, మౌళిక వసతుల శాఖ మంత్రి బిసి జనార్దనరెడ్డి కూడా ప్రతిపాదించడములో అద్యక్ష పదవ ఎట్టకేలకు తులశిరెడ్డిని వరించింది. మొత్తంమీదచాలా కాలం నుండి నానుతున్న అద్యక్ష పదవి తులశిరెడ్డిని వరించింది.

# కర్నూలు డిఈవోగా.. సుధాకర్ నియామకం

**కర్నూలు విద్య, డిసెంబరు 9, ప్రభాతవార్త:**



కర్నూలు జిల్లా విద్యాశాఖాధికారిగా ఎల్ సుధాకర్‌ను నియమిస్తు రాష్ట్ర విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి కోన శశిధర్ మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు. విశాఖ జిల్లా భీమునిపట్నంలో డైయెట్ కళాశాలలో సీనియర్ లెక్చరర్‌గా విధులు నిర్వహిస్తున్న సుధాకర్ త్వరలో బాధ్యతలు స్వీకరించనున్నారు. ప్రస్తుతం డిఈవో పనిచేస్తున్న శ్యామూల్ పాల్‌ను ఎఫ్ఏసీ విధుల నుంచి రిలీవ్‌చేస్తు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

# డి.సి.హెచ్ పరిధిలో సర్టిఫికెట్ల వెరిఫికేషన్ పూర్తిచేసిన అధికారులు

**: కొంతమంది అభ్యర్థులు నాట్ విల్లింగ్ గా ప్రకటించడంతో ఖాళీలు కొనసాగనున్న అవకాశం**




**కర్నూల్ హాస్పిటల్ డిసెంబర్ 9 ప్రభాతవార్త :**

డి.సి.హెచ్ పరిధిలో ఈరోజు పలు విభాగాలకు సంబంధించిన సర్టిఫికెట్ల వెరిఫికేషన్ పూర్తి చేశారు. పోస్టుమార్టం అసిస్టెంట్ 6, థియేటర్ అసిస్టెంట్లు 6, జనరల్ డ్యూటీ అటెండెంట్లు 13 మంది అభ్యర్థుల సర్టిఫికెట్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆరో తేదీన డాక్టర్ జఫుల్లా వివరణ కోరగా, పోస్టుమార్టం అసిస్టెంట్ 6, థియేటర్ అసిస్టెంట్ 3, జనరల్ డ్యూటీ అటెండెంట్ 16 పోస్టుల కోసం ముగ్గురు అభ్యర్థులు "నాట్ విల్లింగ్" అని తెలిపారు. దీనితో సంబంధిత విభాగాల్లో ఖాళీలు కొనసాగనున్నాయని అధికారులు పేర్కొన్నారు. అదేవిధంగా, ల్యాబ్ టెక్నీషియన్ ఒక పోస్టుకు సంబంధించిన పూర్తి మెరిట్ లిస్ట్ ఆన్లైన్‌లో ప్రచురించలేదని కొందరు అభ్యర్థులు అభ్యంతరం వ్యక్తం చేయగా, డాక్టర్ జఫుల్లా వారికి పూర్తి వివరణ అందించారు.

# యువత మేలుకో.. కూటమి చేస్తున్న దారుణాన్ని గుర్తించు

**కర్నూలు అర్బన్ డిసెంబర్ 9 ప్రభాతవార్త :**



యువనేత కాటసాని శివ నరసింహారెడ్డి ఆధ్వర్యంలో "యువత మేలుకో" కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన వైఎస్సార్ సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రాంభూపాల్ రెడ్డిముందుగా వైయస్ జగన్మోహన్ రెడ్డి సతీమణి వైయస్ భారతి పుట్టినరోజు వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం యువతను ఉద్దేశించి మాట్లాడుతూకూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ వంటి హామీలను గాలికి వదిలేసిన కూటమి ప్రభుత్వం. అధికారంలోకి రావడానికి సూపర్ సిక్స్ అనే అబద్ధపు హామీలిచి రాష్ట్ర ప్రజలను మోసం చేశారని తెలిపారు. వైసీపీ అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టిన వాలంటీర్లు ను మోసం చేసి ఎలక్షన్లల ముందర వాలంటిర్ లకు కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే 10వేల రూపాయలు ఇస్తామని చెప్పి వాలంటీర్ల వ్యవస్థను కూటమి ప్రభుత్వం తొలగించి వాలంటరీల జీవితాన్ని నాశనం చేసింది అని తెలిపారు. ఉమ్మడి కర్నూలు జిల్లా లో 5వేలకు పైగా నిరుద్యోగ యువత ఉన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి దగ్గర దగ్గర రెండు సంవత్సరాలు కావస్తుంది. ఎటువంటి నిరుద్యోగ భృతి ఇవ్వని పరిస్థితి. కాటసాని రాంభూపాల్ రెడ్డి చేసిన అభివృద్ధి ప్రజలకు తెలుసు నియోజకవర్గంలో ఏ రైతుకు అన్యాయం జరకుండా అధికార్లతోనూ, మంత్రులతో మాట్లాడి నియోజకవర్గం లో ప్రత్యేక చొరవ తీసుకుని అభివృద్ధి కి కృషి చేశాననీ తెలిపారు. కూటమిలో రైతులకు గిట్టుబాటు ధర కల్పించలేక ఉల్లి, మామిడి, వేరుశనగ వంటి పంటలు రోడ్డుపై పోసే పరిస్థితి రాష్ట్రంలో నెలకొందన్నారు. కూటమి ప్రభుత్వం ఏ రైతుకు గిట్టుబాటు ధర ఇచ్చారో చెప్పాలని ప్రశ్నించారు. కాటసాని రాంభూపాల్ రెడ్డి నియోజకవర్గం లో జిల్లా కలెక్టర్లను మొదలుకొని అధికారులను పిలిపించి, రైతులకు పనులు చేయించారన్నారు. నన్నూరు నుంచి నాగలాపురం వరకు రోడ్లు హుసేనాపురం నుంచి గడివేముల వరకు రోడ్లు వేయించామన్నారు.. మేము చేసిన పనులకు మీరు భూమి పూజలు చేయటం సిగ్గుచేటు అని అన్నారు. రైతుల నుంచి మొక్కజొన్న పంటను 2300 ఇచ్చి కొనే పరిస్థితులలో కూటమి ప్రభుత్వం లేదన్నారు. మా పార్టీ మీద, మా నాయకుల మీద అబండాలు వేయడం సిగ్గుచేటన్నారు. 42వేల మెజారిటీతో గెలిచిన నేతను నేను నాపై మాట్లాడే అర్హత కూటమి నాయకులకు లేదుఇండిపెండెంటుగా పోటీ చేసి చూడండి నా సత్తా ఏంటో మీకు తెలుస్తుందన్నారు.. మందు తాగేవాళ్ళే మీ ప్రభుత్వాన్ని తిట్టే పరిస్థితికి వచ్చిందన్నారు. బెల్టు షాపులను గ్రామాల్లో ఏర్పాటు చేసి అమ్మేదాకా వచ్చారనీ ఈ కూటమి ప్రభుత్వ లీడర్లు అని దుయ్యబట్టరు. ఈ కార్యక్రమంలో కర్నూలు నగర మేయర్ బి వై రామయ్య, డిప్యూటీ మేయర్ సిద్ధారెడ్డి రేణుక, వైఎస్ఆర్సీపీ కార్పొరేటర్లు, కర్నూలు జిల్లా, నియోజకవర్గ, మండల స్థాయి యువజన విభాగం అధ్యక్షులు, నియోజకవర్గ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పిల్లిగుండ్లలో డెంగ్యూ కేసు నమోదు



**గోనెగండ్ల,డిశంబరు,9, ప్రభాతవార్త**

మండల పరిధిలోని పిల్లిగుండ్ల గ్రామంలో 20ఏళ్ల వ్యక్తికి మంగళవారం డెంగ్యూ సోకినట్లు జిల్లా మలేరియా అధికారి నూకరాజు తెలిపారు. గ్రామానికి చె ందిన వ్యక్తికి గత వారం రోజులుగా జ్వరం ఉండటంతో స్థానిక వైద్యుల దగ్గర చికిత్స చేయించుకున్నారు. ఆయినప్పటికి జ్వరం తగ్గక పోవడంతో కర్నూలు ఆసుపత్రికి వెళ్లారు. అక్కడ డెంగ్యూ వ్యాధి సోకినట్లు నిర్ధారణ అయింది. దీంతో మంగళవారం పిల్లిగుండ్లకు జిల్లా మలేరియా అధికారి నూకరాజు, సబ్ యూనిట్ ఆఫీసర్ కృష్ణుడు, గ్రామాన్ని చేరుకొని గ్రామంలో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిభిరం ఏర్పాటు చేశారు. ఉచితంగా మందులను పంపిణీ చేశారు. వ్యాధిగ్రస్తుని ఇంటి పరిసరాలలో దోమల నివారణ మందులను పిచికారి చేయించారు. గ్రామస్థులకు పలు వైద్యసలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పరమేష్, ఎంఎల్‌హెచ్‌పీ అనిత, ఎఎన్ఎమ్, ఆశా పాల్గొన్నారు.

# క్రీడలతోనే శారీరక ధృడత్వం, మానసిక ఉల్లాసం

**– ప్రభుత్వ పాఠశాలలపై ప్రజల్లో నమ్మకం పెంచండి కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి**

**బేతంచెర్ల, డిసెంబరు 9, ప్రభాతవార్త:**



రాష్ట్రస్థాయిలో విద్యాశాఖమంత్రి నారా లోకేష్ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు సైతం క్రీడలు నిర్వహించే విధానానికి శ్రీకారం చుట్టడం హర్షణియమని క్రీడలతోనే శారీరక ధృడత్వం, మానసిక ఉల్లాసం పెంపొందుతుందని డోన్ ఎమ్మెల్యే కోట్ల జయసూర్య ప్రకాష్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని సిమెంట్‌నగర్ పాఠశాల యందు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు నిర్వహించిన మండలస్థాయి క్రీడలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ముందుగా జాతీయ పతాకాన్ని అవిష్కరించారు. అనంతరం ఉపాధ్యాయులకు క్రికెట్ విభాగాన్ని ప్రారంభించడం జరిగింది. ఎమ్మెల్యే బ్యాటింగ్ చేయగా ఎంఈవో సోమశేఖర్ బౌలింగ్ చేశారు. ఉపాధ్యాయుల్లో ఉత్సాహన్ని నింపారు. ఉపాధ్యాయునిలకు త్రోబాల్ పోటీలు నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు క్రీడలు అడడం విద్యార్థులకు స్ఫూర్తిదాయకంగా ఉంటుందన్నారు. క్రీడల్లో పాల్గొనే ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు అభినందనలు తెలిపారు. అనంతరం మహాత్మజ్యోతిరావు పూలే బీసీ గురుకుల పాఠశాలను ఆయన సందర్శించారు. విద్యార్థులకు మధ్యాహ్నభోజనం వడ్డించడాన్ని పరిశీలించారు. భోజన నాణ్యతను పరిశీలించడం జరిగింది. ప్రజల్లో ప్రభుత్వ పాఠశాలల పట్ల నమ్మకం పెంపొందించేలా బోధన అభ్యాసన ప్రక్రియలను కొనసాగించాలని సిబ్బందికి సూచించారు. అలాగే ఆర్ కొత్తపల్లె సచివాలయాన్ని అకస్మికంగా తనిఖీచేయడం జరిగింది. రికార్డులను పరిశీలించి సిబ్బంది పనితీరుపై అరాతీశారు. ప్రజలకు అందించాల్సిన సేవల విషయంలో ఎప్పుడు అందుబాటులో ఉండాలని సిబ్బందికి సూచించారు. అయా కార్యక్రమాల్లో టీడీపీ మండల కన్వీనర్ యల్ల నాగయ్య, పట్టణ అధ్యక్షురాలు బగ్గన ప్రసన్నలక్ష్మి, ఎంఈవో-2 అబ్రహం, పీడీలు, ఉపాధ్యాయులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాట్‌షర్క్యూట్‌తో.. గుడిసె దగ్ధం

**-రూ. 5లక్షల ఆస్థి నష్టం**

**గోనెగండ్ల,డిశంబరు,9, ప్రభాతవార్త**



మండల పరిధిలోని ఎర్రబాడు గ్రామంలో విద్యుత్ షాట్‌షర్క్యూట్ కారణంగా కుమ్మరి శ్రీనివాసులకు చెందిన గుడిసె దగ్ధమైంది. దాదాపు రూ. 5లక్షల ఆస్థి అగ్నికి ఆహుతైంది. ఇంటి యజమాని శ్రీనివాసులు ఆయన భార్య, పిల్లలు కట్టు బట్టలతో నిలవాల్సి వచ్చింది. శ్రీనివాసులకు భార్య లలితమ్మ, కుమారుడు ఓబిలేషు, కూతురు మల్లేశ్వరి ఉన్నారు. గత వారం రోజులు క్రితం తమ పొలంలో పండిన 8 క్వింటాళ్ల పత్తి, ఆముదాల పంటలను గుడిసెలో నిల్వ చేసుకున్నారు. సోమవారం శ్రీనివాసుల భార్య లలితమ్మ కూతురు మల్లేశ్వరి ఊరికి వెళ్లారు. మంగళవారం శ్రీనివాసులు, కుమారుడు ఓబిలేష్ మాత్రమే ఇంట్లో ఉన్నారు. ఉదయం శ్రీనివాసులు పొలంలో సాగు చేసిన మొక్కజొన్నకు నీరు కట్టేందుకు వెళ్లారు. గుడిసెలో కుమారుడు ఓబిలేష్ ఒక్కరే ఉన్నారు. ఉదయం 8 గంటల సమయంలో గుడిసెలో ప్రమాదవత్తు విద్యుత్ షాట్ షర్క్యూట్ కారణంగా విద్యుత్ వైర్‌కు నిప్పురాసుకుంది. దీంతో నిప్పురవ్వలు పత్తి పంటపై పడటంతో మంటలు చెలరేగాయి. ఈ కారణంగా పత్తి, ఆముదాలు కాలి బూడిద ఆయ్యాయి. దీంతో పాటు ఇంట్లో ఉన్న పంట సామాగ్రి, బట్టలు, నగదు, డబ్బులు, తిండి గింజలు ఇతరత్రా సామాగ్రి కాలి బూడిదయ్యాయి. దాదాపు రూ. 5లక్షల మేర పంట నష్టం వాటినట్లు బాధితుడు శ్రీనివాసులు తెలుపుతున్నారు. విషయం తెలుసుకున్న వీఆర్వో ఈశ్వరరెడ్డి సాయంత్రం కాలిపోయిన గుడిసెను పరిశీలించి ఎంత నష్టం జరిగిందని అంచనా వేసి నివేధిక తయారు చేసి ఉన్నతాధికారులకు పంపారు. అయితే కట్టు బట్టలతో బజారున పడ శ్రీనివాసుల కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్థులు కోరారు.

# మైపర్ ఉద్భవ్ 2025 పోస్టర్ విడుదల

**కర్నూలు విద్య, డిసెంబరు 9, ప్రభాతవార్త:**

కర్నూలు నగరంలో ఏ క్యాంపు నందు గల మైపర్ ఫార్మసీ కళాశాల యందు మంగళవారం కళాశాల అకాడమిక్ డైరెక్టర్ డా.స్టెల్లా సతీష్, మైపర్ ఉద్భవ్-2025 పోస్టర్‌ను విడుదల చేశారు. ఈసందర్భంగా అకాడమిక్ డైరెక్టర్ మాట్లాడుతూ రాయలసీమ జిల్లాల నుండి విద్యార్థిని విద్యార్థులు స్పోర్ట్స్ మరియు కల్చరల్ ఫెస్ట్ ఈనెల 16,17తేదిల్లో మైపర్ ఫార్మసీ కళాశాల యందు జరుగును, ఫార్మసీ విద్యను అభ్యసించి విద్యార్థులు ఇందులో పాల్గొని వారియొక్క స్పోర్ట్స్ మరియు కల్చరల్ టాలెంట్‌ను నిరూపించుకోగలరని తెలిపారు. ఈసందర్భంగా విద్యార్థులకు స్పోర్ట్స్‌లో క్రికెట్, వాలిబాల్, కబడ్డీ, బాయిస్ కొరకు, అమ్మాయిలకు ఫ్రెడ్లి క్రికెట్ మ్యాచ్, వాలిబాల్, కబడ్డీ ఇతర కల్చరల్ కాంపిటేషన్స్ జరుగును ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా.రాజ్‌కుమార్, వైస్ ప్రిన్సిపాల్ కాసర్ల సరేష్, భాస్కర్ ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

